తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




శనివారం నవంబర్ 08 2025 | సంపుటి :03 | సంచిక :128 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## వందేమాతరం మూలభావం అదే: ప్రధాని మోదీ

వందేమాతరం గేయం (%ఖుఅంవ మీఙ్ఖుతీఖుఎ%) ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. "వందేమాతరం శబ్దం ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుంది. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుంది" అని అన్నారు.

వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ (%ూవీ వీశీఃఱ%) అన్నారు. "వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి" అని పేర్కొన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది.





## డిసెంబర్ 30 నుంచి తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం: తితిదే ఈవో

తిరుమల: తిరుమల శ్రీవారి భక్తుల విజ్ఞప్తి మేరకు అంగ ప్రదక్షిణ టోకెన్ల జారీని డిప్ విధానం నుంచి మార్చినట్లు ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ఆన్‌లైన్ కోటా విడుదల చేయనున్నట్లు చెప్పారు.



## కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు




మిగతాది 2లో

## దిల్లీ ఏటీసీలో వైఫల్యం.. సైబర్ దాడే కారణమా?

దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో రెండు, మూడు రోజులుగా సాంకేతిక సమస్యతో వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సమస్యే దీనికి కారణంగా భావిస్తున్నారు. సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నప్పటికీ.. సైబర్ దాడే దీనికి కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏటీసీ ఆటోమేషన్ వ్యవస్థలోకి మాల్‌వేర్‌ను చొరబాటు వల్లే ఈ సమస్య

2లో

## రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ అధైర్యపడొద్దు: సీఎం చంద్రబాబు



- పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందిస్తున్నారు.
- జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయని తెలిపారు.
- సాగునీటి ప్రాజెక్టులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నారు.
- రాయలసీమలో అన్ని రిజర్వాయర్లు పూర్తి చేశామని తెలిపారు.
- కరవును శాశ్వతంగా నివారించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారు.

గుంటూరు: రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ అధైర్యపడొద్దు.. ఆత్మహత్యలు చేసుకోవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. " రైతును ఆదుకునేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. మొన్నటి తుపానులో నష్టపోయిన రైతులను ఆదుకున్నాం. మేం వచ్చాక పంటల బీమా చెల్లించి రైతులకు అండగా నిలిచాం. పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకున్నాం. పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు ఇస్తున్నాం. జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నాం. రాయలసీమలో అన్ని రిజర్వాయర్లు పూర్తి చేశాం. కరవును శాశ్వతంగా నివారించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. తరచుగా వచ్చే తుపాన్ల వల్ల కూడా రైతులు నష్టపోతున్నారు" అని సీఎం చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## అడ్డగోలుగా ఫీజులు పెంచి.. రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు: సీఎం రేవంత్‌రెడ్డి



- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.
- విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు.

2లో

## బ్యాడ్ బ్రదర్స్ హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు: రేవంత్‌రెడ్డి

- కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, కొత్త సచివాలయం, ప్రగతి భవన్ వంటివి పేదలకు ఉపయోగపడేవి కావు, విలాసవంతమైన భవనాలు మాత్రమే.
- కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది.
- కొడుకును సీఎం చేయాలనే ఉద్దేశంతో వాస్తు సరిగా లేదని పాత సచివాలయాన్ని కూలగొట్టి కొత్తది కట్టారు.
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రతిపక్షాలు, మీడియాపై నిఘా కోసమే పెట్టారు.
- పదేళ్లలో మెట్రో రైలును ఒక్క కిలోమీటరు కూడా పొడిగించలేదు, పాతబస్తీ మెట్రోను పక్కకు పెట్టారు.

మిగతాది 2లో

## కర్నూలు ప్రమాదం.. వేమూరి ట్రావెల్స్ బస్సు యజమాని అరెస్టు



మిగతాది 2లో

వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాని వేమూరి వినోద్‌ను కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు.

## క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌పై సీపీ సజ్జనార్ ఆగ్రహం



మిగతాది 2లో

- బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారని, వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
- బెట్టింగ్ కారణంగా వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని

## కాంగ్రెస్ పాలనలో నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారు: హరీశ్‌రావు

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే ప్రజలు మూడేళ్లపాటు నరకయాతన అనుభవించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.
- ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు 'వికాసానికి (అభివృద్ధికి)' మరియు 'విధ్వంసానికి' మధ్య జరుగుతున్నాయని, ప్రజలు ఏది కావాలో తేల్చుకోవాలని కోరారు.
- రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదు



మిగతాది 2లో

# సంపాదకీయం

## నితీశ్‌ను కాదనలేని బీజేపీ

బిహార్‌కి మజ్బూరి హై, నితీశ్‌కుమార్ జరూరి హై' బిహార్ నిస్సహాయంగా ఉన్నది, నితీశ్‌కుమార్ నాయకత్వం అవసరం... ఈ ఆకర్షణీయ నినాదాన్ని నేను మొట్టమొదట 2017లో ...

'బిహార్‌కి మజ్బూరి హై, నితీశ్‌కుమార్ జరూరి హై' (బిహార్ నిస్సహాయంగా ఉన్నది, నితీశ్‌కుమార్ నాయకత్వం అవసరం).. ఈ ఆకర్షణీయ నినాదాన్ని నేను మొట్టమొదట 2017లో భారతీయ జనతా పార్టీ కార్యాలయం వెలుపల విన్నాను. అనివార్యంగా విన్న ఉద్ఘోష అది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీతో మళ్లీ చేరేందుకు నితీశ్ నిర్ణయించుకున్న సందర్భమది. బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగేందుకే నితీశ్ పార్టీ మారారని మరి చెప్పనవసరం లేదు. మోదీతో ఉన్న పాతస్నేహాన్ని మళ్లీ చిగురింపచేసుకునేందుకే ఆయన ఆ నిర్ణయం తీసుకోలేదు. రాజకీయ సౌలభ్యం కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు. ఇది జరిగి ఎనిమిది సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆ పరిస్థితిలో మార్పు ఏమీ లేదు. సరే బీజేపీకి నితీశ్‌బాబు పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేవేలేవని తొట్టతొలుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందున బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వృద్ధాప్యం పైబడిన నేత నితీశ్. వయసు పొద్దు వాలిపోయిన వేళ ఆరోగ్యం సైతం ఆయనకు దూరంగా ఉంటోంది. ఇటువంటి పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉండడమే మేలు అని నితీశ్ నిర్ణయించుకున్నారు. ఆ నిర్ణయంతో ఆయన నిశ్చింతగా ఉన్నారు. బిహార్ రాజకీయాలలో షేక్స్పియర్ విషాద నాటకం తరహాలో ఒక నాటకం సుదీర్ఘకాలంగా ప్రదర్శితమవుతోంది. మండల్ ఉద్యమంతో ఈ విషాద ప్రహసనం ప్రారంభమయింది. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలు ఆ సుదీర్ఘ నాటకంలో చివరి అంకంగా చెప్పవచ్చు.మూడున్నర దశాబ్దాల క్రితం మండల్ ఉద్యమంతో ప్రభవించిన నాయకద్వయం లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్. 'బ్రదర్స్ బిహారీ'గా సుప్రసిద్ధమయ్యారు. అయితే పరస్పరం పూర్తిగా భిన్నమైనవారు. తొలి జనప్రియ నాయకుడుగా అధికార అందలాలు ఎక్కిన లాలూప్రసాద్ యాదవ్ ఇప్పుడు శారీరకంగా బలహీనుడు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేకపోతున్న అనారోగ్యగ్రస్తుడు. పార్టీ బాధ్యతలను పూర్తిగా కుమారుడు తేజస్వి యాదవ్‌కు అప్పగించారు. తేజస్వి నవతరం నాయకుడు. అయితే తండ్రితో ఉన్న జన సమ్మోహన శక్తి ఈ యువనేతలో కానరాదు. 1970 దశకంలో జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో జరిగిన విద్యార్థి యువజన ఉద్యమం నుంచి ప్రభవించిన నాగరిక నాయకుడు నితీశ్‌కుమార్. ఈయనా ఇప్పుడు వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. శరీరాని కంటే మానసిక సామర్థ్యాలను కుంగదీస్తున్న అనారోగ్యమది. బారతీయ జనతా పార్టీకి నరేంద్ర మోదీయే సర్వోన్నత నాయకుడు. మోదీ మాటే తుది మాట. అయితే సమస్త బిహార్ ప్రజలను సమరీతిలో ఆకట్టుకోగల సమర్థ నాయకత్వం బిహార్‌లో బీజేపీకి లేదు. భారత జాతీయ కాంగ్రెస్ శ్రేయోభిలాషులను కాలం పరిహరించివేసింది. ఇప్పుడు ఈ పార్టీ దాదాపు అచేతన స్థితిలో ఉన్నది. ఇక యువ నాయకుడు ప్రశాంత్ కిశోర్ బిహారీలను విశేషంగా ఆకట్టుకుంటున్నారు, సందేహం లేదు. అయితే కులాల నిర్ణయాత్మక అంశంగా ఉన్న బిహార్ రాజకీయాలలో ఈ యువనేత జయపతాక ఎగురవేయగలడా? సంప్రదాయ అధికార నిర్మాణాలు, సామాజిక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఈ కొత్త నేత బిహార్ సమాజంలో మౌలిక మార్పులు తీసుకువస్తానని వాగ్దానం చేస్తున్నారు. బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సూరాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా? ఇప్పుడు మళ్లీ నితీశ్‌కుమార్ విషయానికి వద్దాం. బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు. ఇప్పటికి మొత్తం తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. రాజకీయ అథ్లెటిక్స్‌లో ఒలింపిక్ స్వర్ణపతకాన్ని అందుకోవడానికి ఆయన అందరికంటే బాగా ముందంజలో ఉన్నారు మరి. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది.

ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేందుకు బీజేపీ ప్రయత్నించింది. నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. ఈ వ్యూహం దాదాపుగా ఫలించింది. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజకవర్గాలలో జయపతాక నెగురవేసింది. బీజేపీ, జనతాదళ్(యు) మధ్య అధికార సమతౌల్యత జాతీయ రాజకీయ పక్షానికే అనుకూలంగా మారింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూపలేదు. నితీశ్‌కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకున్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువునా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. సంభావ్య పర్యవసానాల గురించి భయపడ్డారు. 2022లో బీజేపీతో తెగతెంపులు చేసుకుని ప్రతిపక్ష కూటమి 'ఇండియా'లో చేరారు. అయితే జాతీయ స్థాయిలో అగ్రగామి నాయకుడుగా ఎదగాలన్న తన ఆకాంక్ష నెరవేరేందుకు ఇండియా కూటమి సహకరించదనే భావన ఆయన మనసును తొలిచివేసింది. దీంతో గత సార్వత్రక ఎన్నికల సందర్భంగా ఒక శుభ దినాన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో చేరారు. ప్రజా జీవితంలో నైతిక విలువలకు నిబద్ధమైన నేతగా పేరుపొందిన నితీశ్‌కుమార్ ఇప్పుడు తన రాజకీయ మనుగడను కాపాడుకోవడంపైనే దృష్టి పెట్టారు. సైద్ధాంతిక విశ్వాసాల స్థానంలో అవకాశవాద రాజకీయాలు ప్రబలిపోయాయి. ఒకప్పుడు 'నయా' బిహార్‌కు సగర్వంగా సారథ్యం వహించిన నితీశ్‌కుమార్ ఇప్పుడు బీజేపీ 'చక్రవ్యూహం'లో చిక్కుకున్నారు. పలు ఇతర రాష్ట్రాలలో తమ మిత్రపక్షాలను బీజేపీ శాసిస్తోంది. తన నిర్ణయాలను ఆ పార్టీలపై రుద్దుతోంది. ఆ మిత్రపక్షాల నాయకులను బహిరంగంగా చిన్నబుచ్చుతోంది. అయితే బిహార్‌లో సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా ఉన్న నితీశ్ జోలికి ఏ విధంగానూ పోయేందుకు బీజేపీ సాహసించడంలేదు. బహిరంగంగాను, అంతర్గతంగాను సీనియర్ నాయకుడుగా ఆయన్ని గౌరవిస్తోంది. ఇతర హిందీ రాష్ట్రాలలో వలే బిహార్‌లో విశ్వసనీయమైన వెనుకబడినవర్గాల నాయకత్వాన్ని పెంపొందించుకోవడంలో బీజేపీ బాగా వెనుకబడిపోయింది బిహార్‌లోని బీజేపీ శ్రేణుల్లో పాతకాలం నాటి అగ్రకులాల ఆధిపత్యం ఇప్పటికీ బలీయంగా ఉన్నది. 2015లో బీజేపీ బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో సొంతంగా అన్ని స్థానాలకూ పోటీ చేసింది. మోదీ హవా ఉధృతంగా ఉన్న ఆ కాలంలో కూడా బీజేపీ చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించలేకపోయింది. లాలూ%-%నితీశ్‌ల సంయుక్త నాయకత్వం బీజేపీ పురోగతిని పూర్తిగా నియంత్రించింది. 2024 సార్వత్రక ఎన్నికలలో సొంతంగా మెజారిటీ సాధించలేకపోవడంతో నితీశ్‌కుమార్‌ను బీజేపీ ఏమీ చేయలేకపోతోంది. సంకీర్ణ రాజకీయ ధర్మాన్ని అనుసరిస్తోంది.తనకు మద్దతునిచ్చిన ప్రతి పార్టీ పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించడాన్ని బీజేపీ అలవరచుకున్నది. 2029 సార్వత్రక ఎన్నికలకు ఇంకా వ్యవధి ఉన్నప్పటికీ ప్రస్తుత దశలో నితీశ్‌ను తొలగించడం తమ భవిష్యత్తుకు శ్రేయస్కరం కాదని బీజేపీ భావిస్తోంది. నితీశ్‌కుమార్ ప్రాభవ ప్రభావాలను ఎంతగా తగ్గించినప్పటికీ ఆయన గెలుచుకోగల ఓట్ల వాటా చాలా అత్యధికంగా ఉంటుందన్న వాస్తవాన్ని బీజేపీ అర్థం చేసుకున్నది. పోటీ కూటమి రాజకీయాలు ప్రబలంగా ఉండే బిహార్ లాంటి రాష్ట్రంలో స్వల్పస్థాయి ఓట్ల వాటా సైతం అంతిమ విజయంలో నిర్ణయాత్మక పాత్ర వహిస్తుంది. 2020 అసెంబ్లీ ఎన్నికలలో జనతాదళ్ ఓట్ల వాటా 15 శాతంగా ఉన్నది. నితీశ్ మళ్లీ అధికారానికి రావడానికి ఇది విశేషంగా తోడ్పడింది. 2005 నుంచి ప్రతి ఎన్నికల్లోను రెండు వర్గాలు నితీశ్‌కు పూర్తి మద్దతునిస్తున్నాయి. మహిళలు, బాగా వెనుకబడిన కులాలవారు నితీశ్‌కు ఎటువంటి మినహాయింపు లేని మద్దతునిస్తున్నారు. మహిళా ఓటర్ల శక్తిని జాతీయ రాజకీయ పక్షాలు కనుగొనక ముందే నితీశ్‌కుమార్ మహిళా ఓటర్ల ఆదరాభిమానాలను ఇతోధికంగా చూరగొన్నారు. మృదుభాషి, అంతర్ముఖుడు అయిన నితీశ్ తన ప్రత్యర్థిగా మారిన స్నేహితుడు, పల్లెటూరి మనిషిలా వ్యవహరించే లాలూప్రసాద్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఈ కారణంగానే మహిళా ఓటర్లను నితీశ్ ఆకట్టుకున్నారు. అచంచలమైన కుల సంబంధిత విధేయతలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు నితీశ్ విజయాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి 2005లో నితీశ్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు చదువుకుంటున్న బాలికలు అందరికీ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఆనాడు లబ్ధి పొందిన బాలికలు ఇప్పుడు వయోజన ఓటర్లుగా ఉన్నారు. ఆ మహిళా ఓటర్లే నితీశ్ నాయకత్వానికి, అధికార ప్రాభవానికి వెన్నుదన్నుగా ఉన్నారనడం సత్యదూరం కాదు. ఈ కారణంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నితీశ్‌ను తన పక్షాన ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. తనను వ్యతిరేకించిన వారిని క్షమించే అలవాటు లేని మోదీ, ఒకప్పుడు నితీశ్ తనను తీవ్రంగా వ్యతిరేకించారన్న వాస్తవాన్ని పూర్తిగా విస్మరించారు. బిహార్‌లో బీజేపీ ఎదుగుదలకు నితీశ్‌తో పొత్తు తప్పనిసరి అని ప్రధానమంత్రి గ్రహించారు.

# అడ్డగోలుగా ఫీజులు పెంచి..

## రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు.

"మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా? రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండి" అని సీఎం అన్నారు.

## కాంగ్రెస్ పాలనలో నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే మూడేళ్లపాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని మాజీమంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. హామీ ఇచ్చిన గ్యారంటీలు ఎగ్గొట్టిన ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు.

బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారన్నారని హరీష్ రావు ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయి అని అంటున్నారని మండిపడ్డారు. కంటోన్మెంట్‌లో 6 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళు ఎక్కడని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ గెలిచిందన్నారు. రెండేళు గా అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సినీ హీరోలను జైల్లో పెట్టిన రేవంత్ రెడ్డి.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. పీజేఆర్‌పై ప్రేమ ఉంటే.. 2023లో పీజేఆర్ కుమారుడికి ఎందుకు టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు.

## కెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌పై సీపీ సజ్జనార్ ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. "బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా..? సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి.. వారి ప్రాణాలను తీయకండి" అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్టు పెట్టారు.

## డిసెంబర్ 30 నుంచి తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం: తితిదే ఈవో

మొదటి పేజీ తరువాయి

తిరుమలలోని అన్నమయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 17 నుంచి 25వ తేదీ వరకు కార్తిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామన్నారు. భక్తుల సూచనల మేరకు శ్రీవారి దర్శనాలకు సంబంధించి శ్రీవాణి, ఇతర దర్శన టోకెన్లు జారీ చేసే విధానంపై పరిశీలించి నివేదిక సమర్పించేందుకు తితిదే బోర్డు ఒక కమిటీని ఏర్పాటు చేసిందని చెప్పారు. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు.."తిరుమలలో డిసెంబర్ 30 నుంచి 2026 జనవరి 8వ తేదీ వరకు శ్రీవారి భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. ఇందు కోసం ఆఫ్‌లైన్, ఆన్ లైన్ టోకెన్ల జారీ విధి విధానాలు త్వరలో తెలియజేస్తాం. రాష్ట్రంలోని వెనకబడిన ప్రాంతాల్లో రూ.750 కోట్ల శ్రీవాణి ట్రస్టు నిధులతో 5 వేల భజన మందిరాలు నిర్మిస్తాం. తిరుమల అటవీ ప్రాంతంలో రానున్న 10 సంవత్సరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు తితిదే బోర్డు నిర్ణయించింది. తితిదే ఆలయాల్లోని ఆయా ప్రాంతాల్లో భక్తుల రద్దీకి తగ్గట్లుగా అన్నప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రాకారము, కల్యాణోత్సవ మండపం, రాజగోపురం తదితర అభివృద్ధి పనులు ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి" అని అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగానూ ఆయనపై చర్యలు తీసుకోవాలని పీసీసీ ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో సీఈవోకు ఫిర్యాదు చేసింది. గురువారం బోరబండలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొంది. "తులం బంగారం ఇచ్చుడు కాదు.. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే ఉన్న బంగారం గుంజుకెళ్తారు. సీఎం రేవంత్‌రెడ్డి.. ఒక్క కేసులో కూడా కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టలేదు. అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి దోచుకున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ" అని సంజయ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## బ్యాడ్ బ్రదర్స్ హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు: రేవంత్‌రెడ్డిద

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: 2004-2014 మధ్య కాలంలోనే రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు."2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరు? ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేది. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదు.

భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణం.

**వారిద్దరినీ బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు..**

2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి.. వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాం. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు ప్రయత్నాలు చేస్తున్నాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

**మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం..**

" కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి 6 నెలలు పార్లమెంట్ ఎన్నికలతో గడిచిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో పనిచేసింది ఏడాదిన్నర మాత్రమే. ఏడాదిన్నరలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. రూ.లక్ష కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7వేల కోట్లకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుంది. దీపావళి రోజు కూడా ఇళ్లలో డ్రగ్స్‌తో పట్టుబడిన వారిని ఏమనాలి? హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. అంబర్‌పేటలో బతుకమ్మకుంటను ఆ పార్టీ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆక్రమించారు. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే.. దానిపై రాజకీయం చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ప్రక్షాళన చేసుకున్నారు.. యూపీలో నది ప్రక్షాళన చేశారు. అహ్మదాబాద్‌లో కొత్త నగరం కట్టుకున్నారు.. తెలంగాణలో అడ్డుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం" అని సీఎం విజ్ఞప్తి చేశారు.ద

## కర్నూలు ప్రమాదం.. వేమూరి ట్రావెల్స్ బస్సు యజమాని అరెస్టు

మొదటి పేజీ తరువాయి

కర్నూలు: వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాని వేమూరి వినోద్‌ను కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయన్ను కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు. కర్నూలు జిల్లాలో ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు.. రోడ్డుపై పడి ఉన్న బైక్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి వీరంతా సజీవ దహనమయ్యారు. ఈ బస్సు రిజిస్ట్రేషన్ విషయంలోనూ లొసుగులున్నట్లు.. సీటర్ వాహనాన్ని స్లీపర్‌గా మార్చినట్లు ఆరోపణలున్నాయి. ప్రమాద ఘటనకు సంబంధించి బస్సు డ్రైవర్, యజమానిపై కేసు నమోదైంది. ఇప్పటికే ఏ-1 అయిన డ్రైవర్ లక్ష్మయ్యను పోలీసులు అరెస్టు చేశారు.

**రూ.10వేల పూచీకత్తుపై విడుదల**

వి. కావేరి ట్రావెల్స్ బస్సు యజమాని వేమూరి వినోద్‌కుమార్ విడుదలయ్యారు. కర్నూలు బస్సు ప్రమాదఘటనలో ఏ2గా ఉన్న ఆయన్ని అరెస్టు చేసిన పోలీసులు.. కర్నూలు స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరుపరిచారు.

## దిల్లీ ఏటీసీలో వైఫల్యం.. సైబర్ దాడే కారణమా?

మొదటి పేజీ తరువాయి

అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ డేటాకు అనుసంధానంగా ఉండే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ లో సాంకేతిక సమస్య వల్లే అంతరాయం ఏర్పడిందని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా పేర్కొంది. దీన్ని పరిష్కరించేందుకు సాంకేతిక బృందాలు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. దిల్లీ ఎయిర్‌పోర్టు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టు చేసింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టు టెర్మినళ్ల లోపల, బోర్డింగ్ గేట్ల వద్ద భారీ సంఖ్యలో ప్రయాణికులు క్యూలో వేచిచూడాల్సి వస్తోంది.

**మాల్‌వేర్ చొరబాటు..?**

ఈ సాంకేతిక సమస్య కారణంగా విమానాల రాకపోకల అప్‌డేట్‌లను ఏటీసీ ఆటోమేటిక్‌గా పొందలేకపోతున్నట్లు తెలిసింది. దీంతో ఏటీసీ ఆటోమేషన్ వ్యవస్థలో వైఫల్యం చోటుచేసుకుందా? అన్న కోణంలో సంబంధిత విభాగాలు దర్యాప్తు మొదలుపెట్టాయి. మాల్‌వేర్ చొరబాటును సాఫ్ట్‌వేర్ సాయంతో గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. సిస్టమ్‌లో కొన్ని కీలక అప్‌డేట్‌లు లేవని, ఎప్పటికప్పుడు బ్యాకప్ వ్యవస్థ కూడా కనిపించలేదని గుర్తించినట్లు సమాచారం. అయితే, ఇవన్నీ ప్రాథమిక అంచనాలేనని, పూర్తి కారణాలను విశ్లేషిస్తున్నట్లు సంబంధిత అధికారులు చెప్పినట్లు పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. మరోవైపు, ఈ సైబర్‌దాడి జరిగినట్లు వస్తున్న వాదనను ప్రభుత్వవర్గాలు తోసిపుచ్చినట్లు తెలుస్తోంది.

**300 విమానాలపై ఎఫెక్ట్..**

దిల్లీ ఐజీఐ ఎయిర్‌పోర్టు దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయం. ఇక్కడ నుంచి నిత్యం దాదాపు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తాయి. కొన్ని రోజులుగా ఇక్కడి విమాన ప్రయాణాలకు తరచూ అంతరాయం కలుగుతోంది. విమాన నావిగేషన్ వ్యవస్థపై ప్రభావితం చూపే జీపీఎస్ స్పూఫింగ్ ఇందుకు కారణనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఊహించని విధంగా ఎయిర్ ట్రాఫిక్ పెరగడంతో అనేక విమానాలను దారి మళ్లించాల్సి వస్తోంది.

# భూమి, భుక్తి,ఈ దేశ విముక్తి, మనిషిని మనిషి దోచే దోపిడీ సమాజం పోవాలి, సమసమాజం రావాలి.

**– అమరవీరుల సంస్మరణ సభ సి పి ఐ యంఎల్ మాస్ లైన్**





ది : 07-11-2025 శుక్రవారం రోజున భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామంలో కోర్సా పోతప్ప,( ధర్మన్న ) కోర్సా వెంకప్ప ( నర్సన్న ) స్తూపం వద్ద మడివి వెంకమ్మ మడివి నాగమణి వేట్లా శ్రీదేవి లు అమరవీరుల జెండా ఆవిష్కరించి న్నారు. అమరవీరుల సంస్మరణ సభ కుంజా అర్జున్ అధ్యక్షతన జరిగింది. ఈ సభను ఉద్దేశించి మాట్లాడుతున్న సి పి ఐ యంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైనది. జీవితం అత్యున్నతమైనది. తమ ప్రాణం, జీవితం కంటే ఎందరో కమ్యూనిస్టు విప్లవకారులు సోషలిస్టు ఆశయాన్ని మహోన్నతంగా భావించారు. తమ కృషి, త్యాగం ఫలించి ఈ దేశంలో సోషలిస్టు సమాజ స్వప్నం ఫలించాలని కలగన్నారు. వీరోచిత తెలంగాణా సాయుధ పోరాటం, నగ్జల్బరీ, దాని కొనసాగింపుగా సాగిన శ్రీకాకుళం గోదావరి లోయ పోరాటాలలో ఎంతో మంది ఉన్నతమైన త్యాగాలు చేసి ప్రజలకు భూమి, హక్కులు సాధించి పెట్టారు. ప్రజలతో సామాజిక విప్లవ చైతన్యం తగిలించారు. సమరశీలతను సమాజానికి అందించారు. అని అన్నారు.

కామ్రేడ్ రాలయ సుభాష్ చంద్రబోస్, డీ. వి కృష్ణ, విక్రమ్, సత్యనారాయణ సింగ్, కానూ సన్యాల్, శ్రీ రాలయ చంద్రశేఖర్, రామనర్సయ్య, పైలావాసు దేవరావు, మాదాల నారాయణస్వామి, ధర్మన్న,దొరన్న, మాధవన్న, ఎల్లన్న, కాచనపల్లి అమరవీరులు, ముస్కి అమరవీరులు మురళి, పగడాల వెంకన్న, బాటన్న, లింగన్న, మేముపల్లి కిరణ్, పిట్ల ఎల్లన్న, కుమారస్వామి, కట్టా నర్సింహారెడ్డి, యానాల మల్లారెడ్డి, ఏనుగు అప్పయ్య.... ఇలా ఎందరెందరో ఈ విప్లవోద్యమంలో తమ జీవితాలను ధారపోశారు. అలాగే అశ్వారావుపేట మండలం ప్రాంతంలో అమరవీరులు కామ్రేడ్స్ లు కోర్సా పోతప్ప( ధర్మన్న ) కోర్సా వెంకప్ప ( నర్సన్న ) పెను బెల్లీ బజార్ చింతాల ముత్తయ్య ( పుల్లన్న ) తదితరులు అమరులు అయిన్నారు. అని వారు మాట్లాడిన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు మాట్లాడిన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ గ్రామ నాయకులు మడకం రామకృష్ణ జెడ్డి అజితా సున్నం మున్నేష్ కురం రాజులు పాయం పోతురాజు సున్నం రామారావు చిద్దుల చిన్నా కాటూరి పెద్ద వెంకటేష్ మడకం వీరభద్రం పొట్టా మోహన్ మడివి వెంకమ్మ మడివి నాగమణి వేట్లా శ్రీదేవి కుర్సం పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

హైదరాబాద్ నగరంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో బంధుమిత్రుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని నూతన వధూవరులను అభినందించి నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆశీర్వదించారు.

# మూసాపేట పంచశీల పాఠశాలలో వందేమాతరం గీతం ఆలాపన...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని మూసాపేట పంచశీల పాఠశాలలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులు వందేమాతరం ఆలపించారు. వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు వందేమాతరం ఆకారంలో కూర్చొని వందేమాతరాన్ని ఆలపించి తమ దేశభక్తిని చాటుకున్నారు. విద్యార్థుల దేశభక్తిని పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత... కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సూచించారు. అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్, గురుగోవింద్ సింగ్ నగర్ లలో డ్రైనేజీ లైన్ పుడుకపోయి డ్రైనేజి నీరు రోడ్డుపైన పొంగుతుదన్న విషయాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్ ల మధ్యలో వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్తా, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోశెట్టిగౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, సత్యరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీహరిల విస్తృత ప్రచారం....

**– రోడ్ షో లో పాల్గొన్న ఎమ్మెల్సీ విజయశాంతి, బలరాం నాయక్, రాములు నాయక్ లు...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో వెంగళరావు డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్, రాజీవ్ నగర్, ఏజీ కాలనీ పరిసర ప్రాంతాలలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు శ్రీహరి లు శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం బోరబండ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్సీ విజయశాంతి బలరాం నాయక్ తో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ను ప్రజలు బలపరిచి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ సంతోషిమాత దేవాలయంలో శ్రీ శ్రీశ్రీ సంతోషిమాత , అయ్యప్ప స్వామి ఆలయ (జీర్ణోద్ధరణ) పునః ప్రతిష్ట మహోత్సవము...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఫతేనగర్ సంతోషిమాత దేవాలయంలో శ్రీ శ్రీశ్రీ సంతోషిమాత , అయ్యప్ప స్వామి ఆలయ (జీర్ణోద్ధరణ) పునః ప్రతిష్ట మహోత్సవము, శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో ఆలయ వ్యవస్థాపకులు కంచి మహేందర్ యాదవ్ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం మన్యశ్రీ అరుణ్ గురుస్వామి ఆశీస్సులు తీసుకుని సంతోషిమాత, అయ్యప్ప స్వామి దివ్యదర్శనము గావించి వారి కృపకటక్షలకు పాత్రులైనారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆలయాలు మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలనీ ఇలాంటి పునఃప్రతిష్ట మహోత్సవాలు భక్తులలో భక్తి, ఆచార, సంస్కార విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. అయ్యప్ప స్వామి మార్గం నియమం, నిష్ట, శాంతి, సేవల మార్గమని ప్రతి భక్తుడు ఆచరించాలని పిలుపునిచ్చారు.

అలాగే ఆలయ వ్యవస్థాపకులు కంచి మహేందర్ యాదవ్ కి, మహోత్సవ నిర్వహణలో పాల్గొన్న అఖండ నిష్టాపరులకు, సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసంఘ సభ్యులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లిలో శుక్రవారం జరిగిన నూతన గృహప్రవేశ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. మిత్రుడు శ్రేయోభిలాషి చింతపట్ల శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని శ్రీనివాస్ రావుని అభినందించి ఆశీర్వదిం చారు. అనంతరం రాజేశ్వరరావు గురుస్వామి సత్యనారాయణ స్వామి వారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మల్లన్నగండి రిజర్వాయర్‌లో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**» ముదిరాజ్ సమాజాన్ని ఆర్థికంగా బలపరచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం**

**» స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మత్స్య సంపదలో ముందంజలో ఉంది**

**» రిజర్వాయర్ కు 32.60 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు**

**» ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 7**

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో వందశాతం సబ్సిడీతో చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో భాగంగా.., శుక్రవారం చిల్పూర్ మండలం, మల్లన్నగండి రిజర్వాయర్‌లో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి శుక్రవారం చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ముదిరాజ్ సమాజాన్ని ఆర్థికంగా బలపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. అందుకే రిజర్వాయర్లలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టాండం జరిగిందన్నారు. రాజకీయాలు పక్కనబెట్టి అందరూ ఏకతాటిపై ఉండి ఉపాధిని సృష్టించుకోవాలి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మత్స్య సంపదలో ముందంజలో ఉందని, 320 చెరువులు, 7 రిజర్వాయర్లు ఈ ప్రాంతంలో ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులందరికీ అందుబాటులో ఉన్న రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపకాన్ని విస్తృతంగా చేపడతాం అని స్పష్టం చేశారు.

గండిరామారం రిజర్వాయర్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 1.60 కోట్ల వ్యయంతో గండిరామారం రిజర్వాయర్ నిర్మాణంచేయడం జరిగిందన్నారు. ఈ రిజర్వాయర్ కింద రైతులు ఇప్పుడు రెండు పంటలు పండించి ఆర్థికంగా బలపడుతున్నారు అన్నారు. అలాగే మల్లన్నగండి రిజర్వాయర్‌కు వచ్చే రెండు వైపులా 32.60 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. మాటలు చెప్పేవారికి కాదు, అభివృద్ధి చేసి చూపించే నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలి అని ఎమ్మెల్యే అన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మున్నూరు కాపు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జనసేన నేత ప్రేమ కుమార్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

మోతినగర్ కమ్యూనిటీ హాల్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించటానికి బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మున్నూరు కాపు, కాపు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ విశిష్ఠ అతిధిగా జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరై కార్యక్రమంలో ప్రసంగించారు.

జనసేన పార్టీ బీజేపీతో కలసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించేందుకు అన్ని స్థాయిల్లో కృషి చేస్తోంది అన్నారు. ఈసారి ఉమ్మడి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన కో ఆర్డినేటర్లు, ప్రెసిడెంట్లు, జనసేన నాయకులు, కార్యకర్తలు , బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయానికి సీలింగ్ ఫ్యాన్ బహుకరణ.



ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో నూతనంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయానికి ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్ర ఫర్టిలైజర్ సౌజన్యంతో ప్రొప్రైటర్ , ధర్మారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశెట్టి రాఘవేంద్ర నర్సాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు పల్లెర్ల వెంకటయ్య గౌడ్ కు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఉపసర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్, మొగిలి, స్వామి,కాటా రవీందర్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం ఎలిగేడు మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎం సి కార్యదర్శి సన్మానించిన మార్కెట్ కమిటి చైర్మన్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 7**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ , ఉన్నత శ్రేణి కార్యదర్శి గా ఉన్నటువంటి ఆర్. మల్లేశం వ్యవసాయ మార్కెట్ కమిటి, వరంగల్లుకు వెళ్ళగా, జమ్మికుంట మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా ఎన్. రాజా ని నియమిస్తూ ప్రభుత్వము ఆదేశాలు జారీ చేయడము జరిగినది.
ఇట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్. రాజా ఉన్నత శ్రేణి కార్యదర్శి (ఇంచార్జ్)గా బాధ్యతలు తీసుకోవడము జరిగినది. అనంతరం, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం, వైస్-చైర్మెన్ ఎర్రం సతీష్ డ్డి, కమిటి సభ్యులు గడ్డం దీక్షత్ గౌడ్ కె. శ్రీపతిరెడ్డి , సభ్యులు, కార్యాలయ సిబ్బంది, అవుట్సోర్సింగ్ సిబ్బంది పాల్గన్నారు

# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జమ్మికుంట బిజెపి నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి జూబ్లీహిల్స్ నవంబర్ 7**



బోరబండ బస్తీ వాసులతో ఎలక్షన్ ప్రచారంలో భాగంగా స్థానికులతో కలిసి సమావేశమై బీజేపీ పార్టీ కి ఓటు వెయ్యాలని అభ్యర్థించిన బీజేపీ కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్‌లి.అనంతరం అపార్ట్మెంట్ వాసులతో ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో బీజేపీ పార్టీ అభ్యర్థి లంకెలా దీపక్ రెడ్డిలి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాసిపేట శివాజీ, కుమ్మరి శంకర్, ప్రవీణ్ భాగిడి,బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేష్ ఠాకూర్, పట్టణ కార్యదర్శి ఠాకూర్ రాకేష్ , తోడి. రవిచంద్ర రెడ్డి.పట్టణ అధ్యక్షులు శనిగరపు రవి, గాజుల రాకేష్ జూబ్లీహిల్స్ బోరబండ బస్తివాసులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివేకానంద డిగ్రీ , పీజీ కళాశాల విద్యార్థులకు 11 గోల్డ్ మెడల్స్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 7**





స్థానిక వివేకానంద డిగ్రీ , పీజీ కళాశాలలో ఎంబీఏ చదువుకున్న ఎనిమిది మంది విద్యార్థులకు 11 గోల్డ్ మెడల్స్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నానకోత్సవం సందర్భంగా వారికి గోల్డ్ మెడల్స్ ని ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో పనిచేసే అధ్యాపకుల శ్రమ, పట్టుదల , విద్యార్థులు అంకితభావం తో చదవడం వలనే ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు. ఈ సందర్భంగా వారిని కళాశాల కరస్పాండెంట్ వి ఆగం రావు , ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏ సి ఓ బి సంపత్ కుమార్ ఏవోబి శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ధనపురి సాగర్ విభాగాధిపతులు డాక్టర్ ఆర్ గోపికృష్ణ డాక్టర్ ఎండి సలీం , అధ్యాపకులు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

# ప్రైవేట్ కాలీజీల సమాఖ్యకు చుక్కెదురు

**అధ్యాపక సభకు అనుమతి ఇవ్వలేమన్న హైకోర్టు**

ఉన్నత విద్యా సంస్థల సమాఖ్యకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించే అధ్యాపక సభకు అనుమతి నిరాకరించింది న్యాయస్థానం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఉన్నందున సెక్యూరిటీ ఇవ్వలేమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ క్రమంలో అధ్యాపక సభ అనుమతి కోసం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ శ్రవణ్ కుమార్ విచారణ జరిపారు. అధ్యాపక సభకు ఎల్బీ స్టేడియం లేదా మరోచోట అయినా ఫర్లేదని అనుమతి ఇవ్వాలని సమాఖ్య లాయర్ కోరారు. అయితే, కాలేజీల బంద్‌ని రాష్ట్ర సర్కార్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది హైకోర్టు. ఈ సభకు అనుమతి ఇవ్వడానికి ఉన్న అభ్యంతరం ఏంటని న్యాయస్థానం ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పక్రియ ముగిసే వరకు హైదరాబాద్ సిటీలో భారీ సభకు అనుమతి ఇవ్వలేమని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో అధ్యాపక సభకు వారం రోజుల తర్వాత అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# శాతవాహన యూనివర్సిటీలో రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 7**

నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్యమవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు.

శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబరిచిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు.
ఈ సందర్భంగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ

క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు. విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు, శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు. అవకాశం, సమానత్వం సృజనాత్మకతతో ఎదగాలని ఆకాంక్షించారు.

విశ్వవిద్యాలయానికి విద్యా రంగాల్లో , విద్యా ప్రమాణాలు నెలకొల్పాలని తెలిపారు.శాతవాహన విశ్వవిద్యాలయానికి న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారు






విద్యారంగం బోర్డు, చాక్ పీస్ లకే మాత్రమే పరిమితం కావద్దు అని అన్నారు.
ప్రస్తుతం విద్యా రంగం సాంకేతికతతో ముందుకు సాగుతుంది అని అన్నారు. డిజిటల్ లెర్నింగ్ భౌగోళిక అవరోధాలను అవకాశాల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసిందని తెలిపారు.

ప్రతీ విద్యార్థి నైపుణ్యం, నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక



నైపుణ్యాలను అందిపుచుకోవాలి అని వివరించారు. తెలంగాణ మట్టి పరిమళాన్ని మరువవద్దని పిలుపునిచ్చారు. అందరూ సమానంగా జీవించే సమాజమే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. ప్రతిభ ఎక్కడైనా వికసిస్తుందని,భయాన్ని, అలసటను అధికమించి ముందుకు సాగాలని అన్నారు. కృషి తో ప్రతీ విద్యార్థి అభివృద్ధి సాధ్యమే అని అన్నారు. విద్యార్థి దశ నుండే సేవా మార్గాన్నిఅనుసరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ జె.బి. రావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

- కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్న నాయకులు.

**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల, నవంబర్ 7,**

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిట్టపల్లి మధు, సత్య గౌడ్ లు మాట్లాడుతూ ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 28 అక్టోబర్ 1958లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా 30 వేల సభ్యత్వాలను నమోదు చేసుకొని 28 రాష్ట్రాలలో విజయవంతంగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తుందని తెలిపారు. శ్రీలంక, నేపాల్, భూటన్ రాష్ట్రాలలోని సంఘాలతో సంబంధాలను సైతం కొనసాగిస్తూ విజయవంతంగా తమ కార్యకలాపాలను ముందుకు తీసుకు వెళ్లడం జరిగుతుందన్నారు. అనేక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకోవడంతోపాటు, తమ హక్కులను కాపాడుకోవడం కోసం అనేక ఉద్యమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు . నేడు తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి సాధన కోసం నిరంతరం ఉద్యమాలు చేయాలని అన్నారు.




సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అదేవిధంగా షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను జర్నలిస్టుల కుటుంబాలకు వర్తింపజేయాలని అన్నారు. వర్కింగ్ లకు అక్రిడిటేషన్ విషయంలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు పని చేయడం లేదని, చివరికి ఆరోగ్యశ్రీ పథకమే దిక్కు అవుతుందని అన్నారు. రెండో విడతలల ఇందిరమ్మ పథకంలో జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలా కోసం ఇండ్లు, స్థలాల




కోసం సిద్ధం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లాలో నూతనంగా ఏర్పడిన టీ డబ్ల్యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని అన్నారు. ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు సింగరేణి ప్రాంతాల్లో సింగరేణి క్వాటర్లను కేటాయించాలని, ఇతర ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర మంత్రికి, జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కామర వెంకటస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చానకొండ శ్రీనాథ్, మడ్డి వేణుగోపాల్ గౌడ్, సభ్యులు సంధినేని నరసయ్య, వీరస్వామి, జాగిరి రాజేష్, ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా నియోజకవర్గంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించిన

## - మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు

- మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్,
- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 7**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ గెలుపు కోసం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నటువంటి సందర్భంలో తెలుగు వెలుగు ప్రతినిధితో చరవాణి ద్వారా మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్షల దిశగా ముందుకు సాగుతోంది, అని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలు నిజమైన అభివృద్ధిని కోరుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు





వేస్తున్న ఈ సమయంలో నవీన్ యాదవ్ గెలవడం అత్యంత అవసరం. ఆయన విజయం అంటే ప్రజల విజయం, అని అన్నారు..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ ప్రేమ్కుమార్,జితేందర్,సంగీత శ్రీనివాస్ యాదవ్.భాస్కర్ రెడ్డి, దూలపల్లి నరేందర్ రాజు పటేల్,కపిల్,కుమార్ గౌడ్, వెంకటేష్ రెడ్డి,మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ కూతురు సాయి చైత్ర కు రెండు గోల్డ్ మెడల్స్.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 7**

సీనియర్ జర్నలిస్ట్ కామినేని మధుసూదన్ కూతురు కామినేని సాయి చైత్ర డిగ్రీ, పీజీ లలో ఉత్తమ ర్యాంకులు సాధించడం ద్వారా రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. కరీంనగర్లోని వివేకానంద డిగ్రీ కళాశాలలో చదివిన కరీంనగర్ కు చెందిన కామినేని సాయి చైత్ర డిగ్రీలో బిబిఎం, లోను పీజీ లో ఎంబీఏ లోను శాతవాహన యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. కళాశాల యజమాన్యం గర్వపడేలా ర్యాంకులు సాధించి రెండు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీలో శుక్రవారం జరిగిన రెండవ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జష్ట్ దేవ్ వర్మ సాయి చైత్ర రెండు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. ఈ




సందర్భంగా వివేకానంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సాగర్ విద్యార్థిని చైత్రను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. సివిల్స్ సాధించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా చెప్పారు. తన పేరెంట్స్ కామినేని సరిత, మధుసూదన్ ప్రోత్సహం తో పట్టుదలతో చదుకోగలిగాన్నారు. సహకరించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం నవంబర్ 08 2025

## లో హాస్పిటల్ సిబ్బంది సాయి వెంకట మద్దు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**– టి స్యాట్, టి.యస్.జి .హెచ్.యం.ఎ ఆధ్వర్యంలో మండల స్థాయిలో క్విజ్ – ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల విద్యార్థులు**

( తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట)




టి స్యాట్, టి.యస్.జి. హెచ్.ఎం.ఎ. ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపన్యాస , క్విజ్ కాంపిటీషన్ , వ్యాసరచన పోటీలను నిర్వహించారు.మండలంలోని 11 పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్విజ్, ఉపన్యాసం పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.

జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. రాజు, యం.సాయికృష్ణ, టి. సంతోష్, యస్. జయదీప్ తదితరులు క్విజ్, ఉపన్యాస పోటీలలో పాల్గొని మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి హేమలత మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే పుస్తక పఠనం, స్వీయ అభ్యసనం అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మాట్లాడుతూ... పిల్లల ప్రతిభా సామర్థ్యాలను, నైపుణ్యాలను కొనియాడారు.

అంతకుముందు ద్వితీయ స్థానంలో బహుమతులు పొందడంపై ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు తో పాటుగా ఉపాధ్యాయ సిబ్బంది టి. సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, ఏసుమని, ప్రభాకర్ రెడ్డి, వనజ, సమ్మయ్య, యం. స్వామి, విజయ, శైలజ, యం. శ్రీనివాస్, కె. సంపత్, ప్రభాకర్, వరదరాజు,లక్ష్మి, రాం.రాజయ్య, ఎల్లయ్య, జి. తిరుమల, స్వరూప రాణి తదితరులు విద్యార్థులను అభినందించారు.

## గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

**– ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**తెలుగు వెలుగు గీసుగొండ, నవంబర్ 7:**
పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గీసుగొండ మండలంలోని బొడ్డు చింతలపల్లి, చంద్రయ్యపల్లి, అనంతరం, కొమ్మల, విశ్వనాథపురం గ్రామాలలో శుక్రవారం సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. సి ఆర్ ఆర్ మరియు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో రూ.33 లక్షల 59 వేల వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేలా



కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజల సంపదను దోచుకుందని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పరకాల డైరీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్నవడ్లకు రూ.500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి వంటి పథకాలు అందజేస్తున్నామని వివరించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## 150 సంవత్సరాల వందేమాతరం గీతం ప్రత్యేక ఆలాపన

**– పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7**
కొత్తగూడెం :కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారము మన జాతీయ దేశభక్తి గీతమైన వందేమాతరంకు ఈరోజు నాటికి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా అన్ని విద్యాసంస్థలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలందరూ కూడా ఈ రోజున 10 గంటలకు




వందేమాతర గీతం ఆలపించాలని ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నవంబర్ 7 నాడు ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్ విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి వందేమాతర గీతం హృద్యంగా ఆలపించి ఆ గీతానికి గౌరవాన్ని ఆపాదించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, వందేమాతర గీతం యొక్క ఆవిర్భావాన్ని, స్వాతంత్రోద్యమంలో అది రగిలించినటువంటి దేశభక్తిని వివరిస్తూ 1870 సంవత్సరం నవంబర్ 7న, బంకించంద్ర చటోపాధ్యాయ అనే గొప్ప రచయిత తాను రాసిన ఆనందమఠం అనే పుస్తకంలో ఈ గీతాన్ని రాయడం జరిగిందని తెల్లవారి దాస్య సుఖాల నుండి విముక్తి కావడానికి, బ్రిటిష్ దొరలను తరిమికొట్టడానికి, సాగిన సుదీర్ఘ స్వాతంత్రోద్యమంలో ఈ వందేమాతర గీతం రణం నినాదాన్ని రగిలించి ప్రజలలో దేశభక్తిని పొంగి పొరలించి, మన దేశ స్వాతంత్ర సముపార్జనలో క్రియాశీలక పాత్ర వహించినందున 1947 ఆగస్టు 15న మనకు స్వాతంత్రం వచ్చిన తర్వాత 1950 నవంబర్ 7న ఈ గీతాన్ని జాతీయగీతంగా సభ ఆమోదించిందని

## ఘనంగా వందేమాతరం గీతా లాపన



(తెలుగు వెలుగు ప్రతిని జమ్మికుంట )
కేంద్ర రాష్ట్ర ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో ఈరోజు వందేమాతరం గీతాలాపన ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం రచించి ఇప్పటికీ 150 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన ఆలపించా లనే ఉద్దేశంతో ఈరోజు పారిశుధ్య కార్మికులు మున్సిపల్ అధికారు లతో ఘనంగా వందేమాతరం గీతా లాపన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్లతో పాటు పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## సామాన్య భక్తులకు అంజన్న మొక్కులు దూరం చేయొద్దు

**– జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్**



**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 07**
ప్రశాంతంగా దేవుడిని దర్శించుకునేందుకే భక్తులు దూర ప్రాంతాల నుండి దేవాలయాలను సందర్శిస్తుంటారు. మొక్కులు చెల్లించుకునేందుకు కుటుంబసభ్యులతో దైవదర్శనాలకు వెళుతుంటారని అధికారుల పుణ్యమా అని తనివితీరా దేవుడిని దర్శించుకోవడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాల్సి పరిస్థితి వస్తోంది. జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని తీసుకున్నా ఆర్జిత సేవల టిక్కెట్లు రేట్లు షాక్ కొట్టేలా ఉన్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు అందనంత దూరంలో టిక్కెట్ ధరలు ఉన్నాయి..దూరం నుంచే దేవుడిని దర్శించుకుని తిరుగుముఖం పట్టాల్సిన పరిస్థితి దాపురించింది. భక్తుల నుంచి వీలైనంత త్వరగా రాబట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.తప్ప భక్తుల భద్రత తావులేకుండా పోయింది. ప్రధాన దేవాలయాల్లో దర్శనం టిక్కెట్ల ధరలు రోజురోజుకూ పెంచేస్తున్నారు. రేట్లు పెంచి సామాన్య ప్రజలకు దేవుడి ని దూరం చేస్తున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్ అన్నారు.

## దొంగతనం చేయడానికి ప్రయత్నించిన గ్యాంగ్

**– అరెస్టు చేసిన పాల్వంచ పోలీసులు అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7**
పాల్వంచ :గురువారం నాడు అర్ధరాత్రి 2గంటల సమయంలో పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 09 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది. కత్తులు,మాస్కులు ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 09 మందిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది.

## రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు వినూత్న కార్యక్రమం..

(తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట )
జమ్మికుంట, హుజూరాబాద్ వైపుగా వెళ్ళే దారిలో డివైడర్స్ కు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రహించి సాలిడ్ వేస్ట్ రూల్స్ ప్రకారం రెడ్యూస్, రియూస్, రీసైక్లింగ్ నుండి జమ్మికుంట మున్సిపాలిటి వాహనాలకు ఉపయోగం లేని వాహనాల టైర్లతో డివైడర్స్ కు కొటేషన్ లతో గొప్ప




కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట నుండి హుజూరాబాద్ కు వెళ్లే డివైడర్స్ సమీపంలో చాలా రోడ్డు ప్రమాదాలు జరిగాయని, వాటిని అరికట్టేందుకు మున్సిపల్ వాహనాల ఉపయోగం కానీ టైర్లను డివైడర్లకు రంగులతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పనికిరాని టైర్లను రియూజ్ చేసి ఇటువంటి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు దీనివల్ల రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చని ఆయన తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో డిఆర్ సిసి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దీనివల్ల పారిశుధ్య కార్మికులు వాటిని రీయూస్ చేసి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వారికే అదే విధంగా చూస్తున్నామని, ఇటువంటి కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, మున్సిపల్ అధికారులకు, కార్మికులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు సొంత ఇంటి కల పేదవారి జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమం

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7**
పాల్వంచ మండలం గుడిపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్న జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు సొంతింటి కల పేదవారి జీవితాల్లో వెలుగును నింపే కార్యక్రమం చేపట్టి సొంతింటి కల నిజం చేసిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, కొత్తగూడెం నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు కూ నంనేని సాంబశివరావు కి, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా కి, జిల్లా మండల అధికారులకి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ధన్యవాదాలు గుడిపాడు గ్రామస్తుల తరపున తెలియజేస్తున్నాను

## విద్యార్థుల బతుకులు రోడ్డుపాలు చేసిన ప్రభుత్వాలు

**– ఎస్ఎఫ్ఐ హుస్నాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.**

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 7**




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హుస్నాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం హుస్నాబాద్ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 6 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న 8400కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల విడుదల చేయాలని వారన్నారు గత నాలుగు రోజులుగా ప్రైవేటు డిగ్రీ కళాశాలలు,ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలు, స్వచ్ఛందంగా వారికి వారే బంధు ఇచ్చుకోవడం జరిగిందీ దీనివల్ల పేద విద్యార్థులు నష్టపోతున్నారు చదువులకు దూరమై ఒకేసారి పరీక్షలు రాయాలంటే ఇబ్బందులు పడుతూ విద్యార్థులు విద్యను నష్టపోతున్న పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది

## లంగ్ ట్రాన్స్‌ప్లాంట్‌తో కొత్త జీవితం

**తెలుగు వెలుగు హనమకొండ**
తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వారికి లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కొత్త జీవం ఇస్తుందని యశోద హాస్పిటల్ వైద్యులు తెలిపారు. హనమకొండ బాలసముద్రం యశోద హాస్పిటల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో డాక్టర్ వడ్డెపల్లి చెతన్ రావు, డాక్టర్ మంజునాథ్ బలే మాట్లాడుతూ, బ్రెయిన్‌డెడ్ దాతల ఊపిరితిత్తులను మార్పిడి చేయడం ద్వారా రోగులు మళ్లీ స్వేచ్ఛగా ఊపిరి పీల్చగలుగుతున్నారని చెప్పారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రులు పల్మనరీ ఫైబ్రోసిస్, సీఓపీడి, కోవిడ్ తర్వాత ఊపిరితిత్తుల నష్టం వంటి వ్యాధులకు విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్లు నిర్వహిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో మొదటిసారిగా పారాక్వాట్ విష ప్రభావంతో దెబ్బతిన్న ఊపిరితిత్తులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ చేయడం తమ విజయంగా పేర్కొన్నారు. ఒక్క దాత ఎనిమిది ప్రాణాలను రక్షించగలడని, అందరూ అవయవదానం చేయాలని వైద్యులు పిలుపునిచ్చారు. కార్యక్రమం

## కటికనపల్లిలో దొంగతనం: కేసును చేదించి దొంగ ను పట్టుకుని రిమాండ్ కు తరలించిన : ఎస్ఐ ప్రవీణ్ కుమార్

**తెలుగు వెలుగు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నవంబర్ 7**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కటికనపల్లి గ్రామానికి చెందిన బోనగిరి వెంకటేశం తన ఇంట్లో దొంగతనం జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వరంలోని పోలీసులు నేరస్తుడు గడమల్ల సదన్ కుమార్ అనే వ్యక్తిని పట్టుకొని విచారణ చేయగా దొంగిలించిన వస్తువులు ఒక జత బంగారం మాటీలు బరువు అందాదా పావుతులం ఒక బంగారు రింగ్ బరువు అందాదా పావు తులం ఒక వెండి బ్రాస్లెట్ బరువు అందాదా రెండు తులాలు, రెండు వెండి గొలుసులు బరువు అందాదా నాలుగు తులాలు, ఒక జత వెండి పట్టీలు బరువు అందాదా రెండు తులాలు 20 వెండి లక్ష్మీదేవి బిల్లలు బరువు అందాదా రెండు తులాలు , ఒక లాప్ టాప్ సీజ్ చేసి నిందితుని రిమండ్ కి తరలించినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు



# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- TSUTF రాజన్న సిరిసిల్ల
- సీనియర్ ఉపాధ్యాయులకి ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి (టెట్) మినహాయింపు ఇవ్వాలి
- మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి
- KGBV ఉపాధ్యాయుల సమ్మెకాల జీతాలు చెల్లించాలి
- గురుకుల పాఠశాలల timetable సవరించాలి



- పెండింగ్ లో ఉన్న 5 DA లను వెంటనే ప్రకటించాలి
- పీఆర్సీని 2023 జులై నుండి అమలు చేయాలి

**తెలుగు వెలుగు ఇల్లంతకుంట ప్రతినిధి, అర్ రేవంత్ గౌడ్**

TSUTF రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఇల్లంతకుంట మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని రహీంఖాన్ పేట మోడల్ స్కూల్ లో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పర్కాల రవిందర్, జంగిటి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని, ముఖ్యంగా ఉపాధ్యాయులు టెట్ గురించి ఆందోళన చెందుతున్నారని విద్యాహక్కు చట్టం అమలకు ముందు మరియు ఎన్సిటిఈ నిబంధనలు 23.08.2010 కంటే ముందే నియామకమైన సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏ లను వెంటనే క్లియర్ చేయాలని, 2023 జూలై నుండి పీఆర్సి అమలు చేయాలని, సీపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటిని క్లియర్ చేయాలని, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లకు మోడల్ స్కూల్ హాస్టల్ ల నిర్వహణ నుండి మినహాయింపు ఇవ్వాలని అలాగే రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెజగం సురేష్, TSUTF జిల్లా కార్యదర్శి కోటగిరి లక్ష్మణ్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు... 33

# కపిశ్వర ఆలయంలో కళ్యాణ మండప భూమిపూజ

- మాజీ మేయర్ వై. సునీల్‌రావు ప్రారంభం

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 07**



కాశ్మీర్‌గడ్డ సాయి కృష్ణ టాకీస్ రోడ్డులోని కపిశ్వర స్వామి ఆలయంలో కళ్యాణ మండపంలో మిగిలిన పనులకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ సహకారంతో ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు కావడంతో నిలిచిపోయిన పనులు పునఃప్రారంభమయ్యాయని తెలిపారు. దాతల సహకారంతో మిగిలిన పనులను పూర్తి చేసి కమ్యూనిటీ హాల్, కళ్యాణ మండపాన్ని భక్తుల కోసం అందుబాటులోకి తీసుకువస్తామన్నారు

# 'కాంగ్రెస్ ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

- జూబ్లీ హిల్స్ ఓటర్లకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 07**

:ఈనెల 11వ తేదీన జరుగునున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆ నియోజకవర్గ ఓటర్లకు పిలుపు నిచ్చారు. శుక్రవారం జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలోగల 61,62వ డివిజన్లలో ఆయన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతోపాటు పార్టీ ముస్లిం నేతలు, మానకొండూర్ మండల నాయకులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతే కాకుండా మసీదుల వద్ద శుక్రవారం నమాజు వెళ్లి వచ్చిన ముస్లిం



సోదరులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రతులతోపాటు పార్టీ అభ్యర్థి తాలూకా ఎన్నికల కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ కు ఓటేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభివద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతోందన్నారు. ముఖ్యంగా ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,

**తెలుగు వెలుగు పరకాల**



కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం సంగెం మండలం మొండ్రాయి,నర్సానగర్ గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన ఇండ్ల మల్లయ్య,పరికి గట్టమ్మ,ఓడెల కుమారస్వామి కుటుంబాలను వారు పరామర్శించారు.రాజాలు విగ్రహాన్ని ఆవిష్కరించిన చల్లా గత సంవత్సరం మృతిచెందిన గొల్లపల్లి వాస్తవ్యులు ఎల్లబోయిన రాజాలు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబసభ్యులు ఏర్పాటుచేసిన ఆయన విగ్రహాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజాలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# చెన్నారావుపేట కాలనీ స్మశాన వాటిక భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలేవి?

అరకొరగా స్పందిస్తూ కాలయాపన చేస్తున్న స్థానిక రెవెన్యూ యంత్రాంగం.

సమస్య పరిష్కరించకుంటే ఆందోళనలు చేస్తామని గ్రామ ప్రజల అభ్యర్థన.

వెంటనే ఆక్రమణకు గురైన స్మశాన వాటిక స్థలాన్ని రక్షించి కాలనీవాసులకి హద్దులు కేటాయించాలని గ్రామ ప్రజల విజ్ఞప్తి.

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి: కూస సుదర్శన్**



చెన్నారావుపేట మండల కేంద్రంలోని చెన్నారావుపేట కాలనీకి చెందిన గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు స్మశాన వాటిక స్థలం విషయమై గురువారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసుకోగా ఇట్టి సమావేశంలో గ్రామ పెద్ద బర్ల దేవదాసు మాట్లాడుతూ చెన్నారావుపేట కాలనీకి కలెక్టర్ ఫార్మింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వం కాలనీ ప్రజలకి ఒక్కొక్కరికి నాలుగు ఎకరాల 13 గుంటల చొప్పున భూమిని కేటాయించడం జరిగింది.

# మలవత్ పూర్ణ తండ్రి అనారోగ్యంతో మృతి ..

-పాకాల గ్రామంలో అంతక్రియలో పాల్గొన్నా గడ్డం ఇందు ప్రియా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 07:**



అత్యంత పిన్న వయస్సులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి ప్రపంచ రికార్డు సృష్టించిన మలావత్ పూర్ణకు పితృవియోగం కలిగింది. ఆమె తండ్రి మలావత్ దేవీదాస్(50) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. గత కొంతకాలంగా కామారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కోమాలో ఉన్న ఆయన ఇవాళ ఉదయం కన్నుమూశారు. అంత్యక్రియలు గురువారం సాయంత్రం ఆయన స్వస్థలం నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పాకాల గ్రామంలో నిర్వహించారు ఆయన పవిత్ర ఆత్మ శాంతికి చేకూరాలని కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా కోరారు. ఈ సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొని మాలావత్ పూర్ణ తండ్రి కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఎంపీ.పి.ఎస్. ప్రభుత్వ పాఠశాల కాంపౌండుకు ఆర్థిక సాయం అందజేసిన నీట్టు వెంకట్రావు..

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 07:**



కామారెడ్డి 35 వ వార్డ్ కాకతీయ నగర్ గురువారం ఎంపీ.పి.ఎస్. ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ గురించి ఉపాధ్యాయులు కాలనీవాసులు దేవునిపల్లి మాజీ సర్పంచ్ నిట్టు వెంకట్ రావు ని అడగగానే తక్షణమే స్పందించి తన సొంత నిధులతో సుమారు 1,50,000 రూపాయల తో కాంపౌండ్ వాల్ ను నిర్మించడం జరుగుతదిని హామీ ఇవ్వడం జరిగినది. దీనికి కాలనీవాసులు, ఉపాధ్యాయులు విద్యార్థులు నిట్టు వెంకట్ రావు కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# మేరా యువభారత్ భద్రాద్రి కొత్తగూడ మరియు భీమ్ రావ్ రాంజీ యూత్ ఆధ్వర్యంలో

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7**



డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాల అకౌంటెంట్ ఆఫీసర్ కమత్తపు భానుచందర్, సహకారంతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ భద్రాద్రి కొత్తగూడెటీ జి టీ డబ్ల్యూ ఆర్ డి ఎస్ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది స్పోర్ట్స్ మెట్ ను కళాశాల ప్రిన్సిపల్ ప్రారంభించడం జరిగింది క్రీడాకారులకు బహుమతులు అందించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి వై ఎస్ ఓ పరాందామారెడ్డి పాల్గొన్నారు యువతీ మణులుకు మూడు రకాల క్రీడా పోటీలు , షటిల్, రన్నింగ్, తగ్గ ఫర్ క్రీడా పోటీలో 150 మంది యువతి మణులు పాల్గొనడం జరిగింది యువతకు మరియు మానసిక ప్రశాంతత కోసం క్రీడా పోటీలు కూడా మంచి ఆరోగ్యం మరియు జ్ఞాపకశక్తి ఉంటుందని ప్రతిరోజు కొంత సమయం క్రీడా పోటీలకి ప్రాధాన్యం ఇవ్వాలనిడి వై ఎస్ ఓ పరాందామారెడ్డి తెలిపారు గెలుపొందిన విజేతలకు ట్రోఫీలు , సర్టిఫికెట్స్ మెడల్స్ అందించడం జరిగింది

# కామారెడ్డి జిల్లా (ఐ.డి.ఓ.సి.)లో వందేమాతరం గేయాలాపన..

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 07:**



వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత జాతీయ గీతం వందేమాతరం రచయిత శ్రీ బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా, భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించబడింది.

# జూబ్లీహిల్స్ ప్రచారం లో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా నవంబర్ 7**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని షేక్ పేట డివిజన్ లో జగిత్యాల జిల్లా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాలతో షేక్ పేట డివిజన్లోని మసీదుల దగ్గర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

# సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం అన్ని ఒకేచోట స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి

**తెలుగు వెలుగునర్సం పేట ప్రతినిధి:**



నర్సంపేట డివిజన్ సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మించుటకై ఈరోజు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి స్థల పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాధవరెడ్డి మాట్లాడుతూ దాదాపు 28 కోట్ల రూపాయల తో నర్సంపేట డివిజన్లో సమీకృత ప్రభుత్వ కార్యాలయాలు సముదాయం ఆర్డీవో, ఎంఆర్ఓ, ఎంపీడీవో,ఏడిఏ,ఎంఈఓ,రిజిస్ట్రార్ ఇతర ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిని ఒకే చోట నిర్మాణం చేసి ప్రజలకు అన్ని కార్యాలయాలు ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా ప్రజలకు సౌకర్యం కల్పించనున్నామని అన్నారు.

# ఆర్ఎంపీల ఇష్టరాజ్యం ప్రజలకు ముప్పు

- అనుమతులు లేని ఆర్ఎంపి పి.ఎం.పి క్లినిక్లపై చర్యలు తీసుకోవాలి
- డివైఎఫ్ఐ కె.వి పి ఎస్ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో కలెక్టర్ రేట్ ఏవో కి వినతి

**తెలుగు వెలుగు ఆసిఫాబాద్ జిలా నవంబర్ 07**



కొమురం భీం జిల్లాలోని వివిధ మండలాల్లో ఆర్ఎంపి పి.ఎం.పి లుగా చలామణి అవుతున్న వైద్యులు తమ స్థాయికి మించి వైద్యం చేస్తున్నారని దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని డివైఎఫ్ఐ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శులు గోడిసెల కార్తీక్ దుర్గం దినకర్ అన్నారు ఆర్ఎంపీలు పీఎంపీలుగా ప్రజలకు అందించే చికిత్స కూడా అధిక మోతాదులో ఇంజక్షన్లు ఇస్తున్నారు అన్నారు ఇంజక్షన్ల బారిన పాడి వారి కిడ్నీలు దెబ్బతినడం జరుగుతున్నాయని క్లినిక్ లో ప్రథమ చికిత్స పరిమితం కావాల్సిన క్లినిక్లు నేడు ఆసుపత్రిలుగా మార్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కావున అలాంటి క్లినిక్లపై చర్యలు తీసుకోవాలని ప్రజల ప్రాణాలను కాపాడాలి అని ఏఓ గారికి వినతి పత్రం అందించారు . అమాయక ప్రజలను ఆసరా చేసుకొని వైద్యం పేరుతో ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు ఇలాంటి వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజలను ప్రజల ప్రాణాలను కాపాడాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టికనంద్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గమ్ నిఖిల్ కెవిపిఎస్ జిల్లా నాయకులు వడ్లూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**– పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**తెలుగు వెలుగు గీసుగోండ**
శుక్రవారం గీసుగోండ మండలంలోని బొడ్డు చింతలపల్లి, చంద్రయ్య పల్లి, అనంతరం, కొమ్మల, విశ్వనాధపురం గ్రామాలలో సి ఆర్ ఆర్,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టనున్న 33 లక్షల 59వేల రూపాయలతో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు

**– పట్టించుకోని విద్యుత్ అధికారులు**



**తెలుగు వెలుగు ఆత్మకూర్**
ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో ఆరేపల్లి వాడలో పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు ప్రజలు నడిచే దారిలో విద్యుత్ తీగలు క్రిందకు వేలాడడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు అటువైపు నుంచి వెళ్లాలంటే విద్యుత్ ప్రమాద బారిన పడవలసిందే వర్షం వచ్చినప్పుడు ఈదురు గాలులు రావడంతో విద్యుత్ వైర్లు చాలా క్రిందికి వేలాడుతున్నాయి , అటువైపు మనుషులు వెళ్లాలంటే ఆ విద్యుత్ వైర్లు తాకే ప్రమాదం ఉందని అంటున్నారు ప్రమాదాలు జరిగితే గాని అధికారులు పట్టించుకోరా పట్టించుకునే పరిస్థితి లేదా అని విద్యుత్ అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు

# గ్రామ సేవకులకు భీమా రక్షణ ఎంపీడీవో తహేరా బేగం..

**తెలుగు వెలుగు ఎల్లారెడ్డి నవంబర్ 07:**



మండల పరిషత్ అభివృద్ధి అధికారి తహేరా బేగం, మండల విద్యా అధికారి ప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని గ్రామపంచాయతీ అడవి లింగాల పరిధిలోని ఎంపీడబ్ల్యు (మల్టీ పర్పస్ వర్కర్స్) కు ఇన్స్యూరెన్స్ భీమా చేయించనైనదనీ, ప్రజా సేవలో నిత్యం కృషి చేసే గ్రామస్థాయి సిబ్బందికి భీమా రక్షణ కల్పించడం ప్రశంసనీయమని అధికారులు తెలిపారు. అనుకోని ప్రమాదాలు, ఆరోగ్య సమస్యల సమయంలో ఈ భీమా రక్షణగా నిలుస్తుందని ఎంపీడీవో తహేరా బేగం పేర్కొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడి కుటుంబ వివాహానికి హాజరైన ఎమ్మెల్యే మదన్మోహన్..

**తెలుగు వెలుగు ఎల్లారెడ్డి నవంబర్ 07:**
టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మేనకోడలు వివాహ శుభకార్యానికి శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరయ్యారు. హైదరాబాద్ లోని అడ్రెస్స్ కన్వెన్షన్‌లో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా ముచ్చటించిన ఎమ్మెల్యే, మహేష్ గౌడ్ కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# పెండింగ్ ఫీజు బకాయిలు వచ్చేవరకు ఉద్యమిస్తాం..

**– విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 07:**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.లక్షలాదిమంది విద్యార్థులకు సంబంధించిన ఫీజుబకాయలు చెల్లించకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు యాజమాన్యాలు విద్యార్థులు గురవుతున్నారని, రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా కళాశాల యాజమాన్యాలు బంద్ ను నిర్వహిస్తున్నాయని,నేటితో నాలుగో రోజుకు చేరుకోవడం జరిగిందని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ లో ఉన్న పూర్తి బకాయాలను చెల్లించి న్యాయం చేయాలని అన్నారు.



# క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు , ములకలపల్లి మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి మరియు 5 మండలాల బీ ఆర్ఎస్ నాయకులు

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7**
నియోజకవర్గ అభివృద్ధి గాలికి వదిలేసిన కాంగ్రెస్ బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు పిలుపుమేరకు నేడు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, ములకలపల్లి మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి మరియు 5మండలాల టిఆర్ఎస్ నాయకులతో కలిసిఎమ్మెల్యే అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు నరకానికి మార్గాలుగా మారాయని.ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న కనీసం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేలకు చీమకుట్టినట్టు కూడా లేదని. డి ఎం ఎఫ్ టి (మైనింగ్), సి ఎస్ ఆర్ నిధులు ఎక్కడికి వెళ్తున్నాయో అర్థం కావడం లేదని.సిట్/స్టాండ్ ఎమ్మెల్యేలు తప్ప ప్రజల కోసం ప్రజాసంక్షేమం కోసం నిలబడేవారు లేరని.అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఒక్క రోడ్డు కూడా పొయ్యలేదని...పొయ్యకపోగా గుంతలు పడ్డ రోడ్లకు సైతం మరమ్మతులు చేసే దిక్కు లేదని.అశ్వారావుపేట



నియోజకవర్గ కేంద్రంలో 23కోట్లతో సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసి పనులను మొదలు పెడితే 2సం దాటినా ఆ పనులను పూర్తి చెయ్యకపోవడంతో అశ్వారావుపేటలో నివసించే ప్రజలు,వ్యాపారస్తులు మరియు పట్టణానికి వచ్చే అనేకమంది నరకం చూస్తున్నారని.భారీ వాహనాలు వెళ్ళే క్రమంలో ఆ రాళ్ళు ఎగిరివచ్చి అద్దాలపై పడి పగిలే పరిస్థితి ఉన్న కనీసం కన్నెత్తి చూసిన నాధుడు లేదని.గిరిజన గ్రామాల్లో మంచి నీరు రావడం లేదు వీధి లైట్లు వెలగడం లేదు చెత్త ట్రాక్టర్ రావడం లేదు

# విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల..

**– నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం**
**– నైపుణ్యంతో మరింత బలం**
**– శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యసాధన భయం, అలసటను అధికమించండి**
**– శాతవాహన యూనివర్సిటీలో రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ**



**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 07**
నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్యమవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు.శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబరిచిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు.ఈ సందర్భంగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు. విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు, శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్ ఇద్దరు వ్యక్తులు రిమాండ్

**తెలుగు వెలుగు ఇల్లంతకుంట ప్రతినిధి,**



ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ శివారులోని ముసుకుపల్లి వాగు నుండి నిన్న అనగా తేదీ: 06.11.2025 రోజున రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ మరియు యజమానులైన కొందిపప్పుల రాజు మరియు కొందికప్పుల ప్రవీణ్ అను వ్యక్తులపై కేసు నమోదు చేసుకొని ఈరోజు జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది...
ఇట్లు సిరిసిల్ల అశోక్, ఇల్లంతకుంట ఎస్సై

# వందేమాతరం గీతం ఆలపించిన విద్యార్థులు

**తెలుగు వెలుగు నవంబర్ 7 /**
పోతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధికారులు, గ్రామస్తులు, విద్యార్థులు కలసి 150 సంవత్సరాల వందేమాతరం గీతాన్ని అలపించి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు భారతమాత చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... వందే మాతారాం గెయ్యం ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తి ని రగిలించే శక్తి ఉందని అన్నారు. బంకించంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం నేటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు.దింతో భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్క భారతీయడు గర్వించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ఉపాద్యాయులు,గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సాదా బైనామాలక రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**తెలుగు వెలుగు నవంబర్ 7 /**



సాదా బైనమాల రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయినట్లు బోధన సబ్ కలెక్టర్ వికాస్ మహాతో తెలిపారు. కోటగిరి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ సిబ్బంది,జిపిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.... భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాదా బైనమాలు రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తిచేయాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు.

# నేడు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని

**కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ పిలుపునిచ్చారుకావలి.**

**తెలుగు వెలుగు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాప్ నవంబర్:07**



వాంకిడి మండలం రేపు ఉదయం 12గంటలకు కాంగ్రెస్ పార్టీ కారాయల లో ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.
నారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజల సంక్షేమమే ఆయన లక్ష్యమని అన్నారు. రేపటి జన్మదిన వేడుకల సందర్భంగా అరటే పండ్లు పంపిణీ, చెట్ల నాటకం, వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలకు హాజరై సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని నారాయణ పిలుపునిచ్చారు.

# ఎస్.సి కాలనీలో రూ.40 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి రామరెడ్డి, నవంబర్ 07:**



రామరెడ్డి పట్టణంలోని ఎస్.సి కాలనీలో రూ.40 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన చేసారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కాలనీలో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి, సిఆర్ఆర్ నిధుల ద్వారా రూ.40 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి, వేగంగా పరిష్కరించినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు.సభలో మాట్లాడిన ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, “రామరెడ్డి మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గ్రామాల్లో సీసీ రోడ్లు, గంగమ్మ వాగు పై వంతెన, రామరెడ్డి రామాలయ దేవస్థానం, కలభైరవ స్వామి ఆలయ అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది. ప్రజల ఆశీస్సులతో రామరెడ్డి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలి

- కోతుల బారి నుండి ప్రజలను , పంట చేనులను కాపాడాలి
- ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి జన్ను రమేష్..



**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి:** చెన్నారావుపేట మండల ఎంపీడీవో కి ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జన్ను రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని,గ్రామాలకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని అన్నారు. రోడ్లు, సైడ్ కాలువలు,వీధిలైట్లు,స్మశాన వాటికలు,విలేజ్ పార్కులు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాలలో అధిక వర్షాల వల్ల దోమలు విపరీతంగా ఉన్నాయని దోమల మందు పిచికారి చేసి సైడ్ డ్రైనేజీలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పెనుగంచి ప్రోలుఎన్టీఆర్ జిల్లా ఆంధ్రప్రదేశ్

## ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ రూరల్ డిసిపి శ్రీ లక్ష్మీనారాయణ శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

**తెలుగు వెలుగు న్యూస్నందిగామ**

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం



పెనుగంచిప్రోలుఎన్టీఆర్ జిల్లా ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ రూరల్ డిసిపి శ్రీ లక్ష్మీనారాయణ శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి ఆలయ అధికారులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు ఆలయ అధికారులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జరగబోవు రంగుల మహోత్సవం కార్యక్రమం గురించి వివరించారు అందరు సహకారంతో శాంతియుతంగా సాంప్రదాయబద్ధంగా రంగుల మహోత్సవం కార్యక్రమం అన్ని డిపార్ట్మెంట్ల కోఆర్డినేషన్తో ఘనంగా నిర్వహించుటకు ముందుగానే తగిన ఏర్పాట్లు చేద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ పెనుగంచిప్రోలు ట్రైనీ ఎస్ఐ గిరి సాయి ఆలయ ఈఈ రమాదేవి ఆలయ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వి.ఆర్.కే. లో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు..

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 07:** వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా




భారతదేశవ్యాప్తంగా జరుగుతున్న వేడుకలలో భాగంగా నేడు రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వి ఆర్ కే జూనియర్ కళాశాలలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకులతో కూడి రోటరీ సభ్యులు వందేమాతరంను ఆలపించారు. అదేవిధంగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డా:ఎం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వందేమాతరం ఆనాడు స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తి అనియు, స్వాతంత్రం సాధించడానికి ఎంతో మంది వీరులకు ఏ విధంగా ప్రోత్సహించిందని విద్యార్థులకు గుర్తు చేశారు.

# స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన "వందేమాతరం "

- స్వాతంత్ర సమరయోధుల రణ నినాదం వందేమాతరం....
- నాటి నుంచి నేటి వరకు ప్రజల్లో దేశభక్తిని కలిగించే గేయం వందేమాతరం...
- నేటి నుంచి నవంబరు 26 వరకు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 07**

స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తికానున్నాయని , ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందేమాతరం 150 వ వార్షికోత్సవ




వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని తెచ్చిందన్నారు. వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు. 150వ వార్షిక వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు . అందులో భాగంగా నేటి నుండి నవంబర్ 26 వరకు జిల్లా లోని అన్ని మండల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి బిజెపి శ్రేణులు తగిన విధంగా కార్యాచరణ చేపట్టి ప్రోగ్రాం ను సక్సెస్ చేయాలని సూచించారు.

# బిచ్కుందలో పలు హాస్టలలో తనిఖీలు..

**తెలుగు వెలుగు నవంబర్ 07:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో సివిల్ సప్లై ఎన్ఫోర్మెంట్స్ అధికారులు శుక్రవారం పలు హాస్టల్లలో తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్, బిసి బాల బాలికల, ఎస్సీ బాల బాలికల హాస్టల్లలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న



పౌష్టిక ఆహారాన్ని విద్యార్థులకు సరిగా అందించాలని పేర్కొన్నారు. మెనూ ప్రకారం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించాలని వార్డెన్లకు తెలియజేశారు.

# డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ పాఠశాల ప్రవేశ దినోత్సవాన్ని "విద్యార్థుల దినోత్సవం" అని కూడా పిలుస్తారు.

**తెలుగు వెలుగు దమ్మపేట ప్రతినిధి నవంబర్ 7**

1900 నవంబర్ 7న, డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ సతారా నగరంలోని రాజ్వాడ చౌక్లోని అప్పటి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ రాజ్వాడ చౌక్ (ఇప్పుడు ప్రతాప్ సింగ్ హై స్కూల్)లో ఇంగ్లీష్ మొదటి తరగతిలో చేరారు. ఆయన ఈ పాఠశాలలో 1900 నవంబర్ 7 నుండి 1904 వరకు అంటే నాల్గవ తరగతి వరకు ఇంగ్లీష్ వరకు చదువుకున్నారు. ఈ పాఠశాల అడ్మిషన్ మరియు ఎగ్జిట్ రిజిస్టర్ యొక్క సీరియల్




నంబర్ 1914, దానిపై డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ పేరు వ్రాయబడింది మరియు ఈ రిజిస్టర్లోని సీరియల్ నంబర్పై భీంరావ్ రాంజీ అంబేద్కర్ సంతకం చేశారు. ప్రస్తుత పాఠశాల ఈ చారిత్రక పత్రాన్ని ఎంతో గర్వంగా మరియు గౌరవంగా భద్రపరిచింది మరియు భద్రపరిచింది.

డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ పాఠశాల ప్రవేశం అన్ని భారతీయులకు,ఎస్సి. ఎస్టీ బిసి మైనారిటీ బహుజన, దళిత, గిరిజన, బలహీన, సంచార వర్గాలకు చాలా స్ఫూర్తిదాయకం. డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ పాఠశాలలో ప్రవేశం పైన పేర్కొన్న అన్నింటికీ విముక్తి, విద్య మరియు పురోగతికి మార్గదర్శకం. డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఉన్నత స్థాయి పాండిత్యం మరియు జ్ఞానం ఉన్నప్పటికీ, అతను తన జీవితాంతం తనను తాను విద్యార్థిగా భావించుకున్నాడు. తన జీవితాంతం వరకు, డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ రోజుకు 18-18 గంటలు చదువుకునేవాడు మరియు అతను చదివిన ప్రతి విద్యా సంస్థ నుండి చురుకైన, తెలివైన, ఆదర్శప్రాయమైన విద్యార్థిగా ఎదిగేవాడు.

# రాష్ట్రస్థాయి స్ జిఐఫ్ స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన కాకతీయ సీబీఎస్ఈ ఈ విద్యార్థులు



**తెలుగు వెలుగున్యూస్ నందిగామ**

ఈనెల 31. 10.25 తేదీ నందు 69 వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు విజయవాడ ఈడుపుగల్లు నందు ఉమ్మడి కృష్ణాజిల్లా బాల బాలికలకు స్విమ్మింగ్ అండర్ 14 అండర్ 17 జిల్లా సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది ఈ పోటీలకు నందిగామ నుండి కాకతీయ విద్యార్థులు పోటీలో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవటం జరిగినది. అండర్ 14 విభాగమున ఎంపికైన బాల బాలికలు ఈనెల 8,9 తేదీలలో విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాల్గొంటారు అని తెలియజేయడం జరిగింది ఈ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కాకతీయ విద్యా సంస్థలు చైర్మన్ కాపా రవీంద్రనాథ్ చైర్మన్ కాపా భారతి డైరెక్టర్స్ కాపా కార్తికేయ సుష్మా ప్రిన్సిపల్ సత్యమూర్తి మేనేజర్ కోటీశ్వరావు స్విమ్మింగ్ కోచ్ ఆకుల గోపీచంద్ వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేయడం జరిగింది

# కరీంనగర్ పోలీసు కమీషనరేట్లో 'వందేమాతరం' 150వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 07**

భారత జాతీయ గేయం అయిన "వందేమాతరం" గీతాన్ని మహాకవి బంకించంద్ర ఛటర్జీ రచించి నేటితో (నవంబర్ 7, 2025 నాటికి) 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కమీషనరేట్ కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో




పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొని, వందేమాతర గేయాన్ని ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ గారు మాట్లాడుతూ, వందేమాతర గీతం స్వాతంత్ర్య సంగ్రామంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తినిచ్చిందని, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే గొప్ప శక్తి ఈ గీతంలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఆర్ ఐ కిరణ్ కుమార్ లతో పాటు కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గేయాన్ని ఆలపించారు.

# భారతీయ యువసేవ సంఘం కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మద్దిశెట్టిని మహిళా కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భం

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని 14 మండలాల మహిళా కార్యకర్తలు మరియు సంఘ కార్యకర్తలు భారతీయ యువసేవ సంఘం కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మద్దిశెట్టి



సామేల్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.కార్యకర్తలు ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత 6 సంవత్సరాలుగా గిరిజన పూజలు, శివశక్తుల పూజలు, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి మద్దిశెట్టి, నిరంతరంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు.రాబోయే రోజుల్లో భారతీయ యువసేవ సంఘం ప్రతి గ్రామం , ప్రతి మండలం ప్రతి జిల్లాలో పూర్తి స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను శాంతియుతంగా సమర్థవంతంగా పరిష్కరించేందుకు మద్దిశెట్టి సేవలు కొనసాగుతాయని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు:**

ఊకే వెంకన్న సూరే సీతారాముల ఈసం నాగలక్ష్మి బానోతు జ్యోతి కిన్నెర రామకృష్ణ కొడెం సీతాకుమారి భూక్య రవి కుదురుపాక నిర్మల కొండగుర్ల రమాదేవి ఊకే చిట్టెమ్మ కుంజ నాగేంద్రబాబు సీతమ్మ సయ్యద్ ఖమ్రుద్దీన్ ఖాద్రి కోరం పద్మ మరియు అనేక మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీఎస్ఓ కార్యాలయం లో ఏసీబీ దాడులు...

**తెలుగు వెలుగు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నవంబర్:07**

దహేగాం వాసవి మాత సీఎంఆర్ రైస్ ప్రభుత్వ లీజు రైస్ మిల్లులోని బులేరో వాహనం పట్టుపడ్డ బియ్యం పిడిఎస్ అని సీజ్ చేసి 75 వేలు లంచం డిమాండ్ చేసిన సివిల్ సప్లై డీఎం నర్సింగరావు..మూడు వాహనాలకు సంబంధించి ఒక్కో వాహనానికి 25వేలచొప్పున 75వేలు లంచం డిమాండ్ చేసిన అధికారి..



ఏసిబి ని ఆశ్రయించి పట్టించిన బాధితుడు..ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ మధు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.సివిల్ సప్లై నర్సింగ రావు తో పాటు జూనియర్ అసిస్టెంట్ మణికంఠను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు...

# అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం వెంటనే బస్ డిపో క్రాస్ రోడ్డులోనే పున ప్రతిష్ఠించాలి.

- పురపాలక కమిషనర్ కు వినతి పత్రం ఇస్తున్నా సిపిఐ జాతీయ నేత
- మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు.



**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 7**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మహ్మదాపూర్ గ్రామంలో నిజాం నవాబుల పానను ఎదిరించి రజాకార్ల రాక్షసుల నుండి ప్రజలను విముక్తి చేసిన అమరజీవి అనభేరి ప్రభాకర్ రావు విగ్రహాన్ని 2012 సంవత్సరంలో అప్పటి మాజీ ఎమ్మెల్యే ,సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి నేతృత్వంలో అప్పటి ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,ప్రస్తుత హుస్నాబాద్ నుంచి ప్రాతినిధ్యం చేస్తున్న రాష్ట్ర మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఉన్న సందర్భంగా అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం ఏర్పాటు చేసినట్లు హుస్నాబాద్ పురపాలక సంఘం కమిషనర్ తాటి మల్లికార్జున్ ను శుక్రవారం నాడు సిపిఐ నాయకులతో కలిసి వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా చాడ వెంకటరెడ్డి గుర్తు చేశారు.

# శిశు సంరక్షణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**– ఎటర్నల్ లైఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గోర్రెకుంట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహణ**

**తెలుగు వెలుగు హన్మకొండ, నవంబర్ 7:** శిశు సంరక్షణ దినోత్సవం సందర్భంగా గోర్రెకుంట అంగన్‌వాడీ కేంద్రంలో ఎటర్నల్ లైఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ఆకులపెల్లి మనోహర్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. పట్టణ వైద్యురాలు డాక్టర్ వేదవి, సైకాలజిస్టు, ఎర్లీ ఇంటర్వెన్షనిస్టు పోలెపాక మధురిమ, స్పెషల్ ఎడ్యుకేటర్ పోలెపాక సునయన, మాజీ ఎంపీటీసీ పోలెపాక సుమన్, ఎలగొండ ప్రవీణ్, ల్యాడల్ల సంపత్, జన్ను నర్సయ్య, అంగన్‌వాడీ టీచర్లు స్వరూపరాణి, పద్మ, రాహేలు, కోమలత, ఏఎన్‌ఎం శకుంతల, ఆశా వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు. సైకాలజిస్టు పోలెపాక మధురిమ మాట్లాడుతూ ు “శిశువుల అభివృద్ధిలో ఆలస్యాలు, ఆటిజం, ఇతర సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో తల్లి గర్భధారణ సమయంలో సరైన




ఆహారం, విశ్రాంతి, ప్రేమపూర్వక వాతావరణం అత్యవసరం. పుట్టిన తర్వాత తల్లిపాలు ఇవ్వడం, టీకాలు వేయించడం, ప్రారంభ దశలో అభివృద్ధి పరిశీలన చేయించడం అవసరం. ఆరోగ్యవంతమైన శిశువు బలమైన భవిష్యత్తుకు పునాది” అని తెలిపారు. డాక్టర్ వేదవి మాట్లాడుతూ ు “శిశువుల ఆరోగ్య రక్షణలో టీకాల ప్రాధాన్యం ఎంతో ముఖ్యమైంది. ప్రభుత్వమిచ్చే టీకాలను సమయానికి వేయించాలి. పరిశుభ్రమైన నీరు, పాలు, సురక్షిత ఆహారం ద్వారా రోగాల నివారణ సాధ్యమవుతుంది” అన్నారు. కార్పొరేటర్ ఆకులపెల్లి మనోహర్ మాట్లాడుతూ ు “ప్రతి పిల్లవాడి అభివృద్ధి వేర్వేరుగా ఉంటుంది. ఏవైనా ఆలస్యాలు గమనించినప్పుడు తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా నిపుణులను సంప్రదించాలి.

# వరి పంట చేనులో ప్రమాదవశాత్తు కింద పడి రైతు మృతి

**గంభీరావుపేట నవంబర్ 07 తెలుగు వెలుగు**



గజ సింగవరంకు చెందిన ధ్యానబోయిన ఇజ్జయ్య (65) రైతు వరి పంట చేను వద్ద ఆకస్మాత్తుగ కింద పడి హటన్మరణం చెందాడు. ఎకరం పొలంలో సాగు చేసిన వరి పంట ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నేల వాలింది. పంట చేతి కి వస్తుందో లేదో అంటూ దిగులు చెంది న రైతు పంట చేనులో ఒక్కసారిగా కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# తాసిల్దార్ కార్యాలయంలో150 ఏళ్లు పూర్తి చేసుకున్న వందేమాతర గీతం

**గంభరావుపేట నవంబర్ 07 తెలుగు వెలుగు**




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని వివిధ ప్రభుత్వం కార్యాలయాల్లో భారత జాతీయ గేయమైన వందేమాతరం, ను రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజు తాసిల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ మేరకు పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో వందేమాతరం గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి సామాన్యులను సమరయోధులుగా మార్చిందన్నారు.. ఈ గేయం అహింసాయుత భారత స్వాతంత్రోద్యమంలో రణ నినాదంగా ఉపయోగపడిందన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మారుతి రెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు,

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**– అల్లం బాలకిషోర్ రెడ్డి సహాయాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు**

**తెలుగు వెలుగు గీసుగొండ**

గీసుగొండ మండలం ఊకల్ గ్రామానికి చెందిన మంచాల ఎల్లయ్య అనారోగ్యంతో ఆరు రోజుల క్రితం మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే, ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు కాంగ్రెస్ నాయకులు. ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండే, బడుగు బలహీన వర్గాల మనోధైర్యం అనే మన ప్రియతమ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్, అల్లం మల్రెడ్డి, రడం భరత్ మృతుని కుటుంబ సభ్యులకు సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగసాని నాగదేవత సంపత్, ఎంపీటీసీ బేతినేని వీరరావు, హెండిగా వెంకటేశ్వర్లు, నర్సింగారావు, పోషలా మల్లేష్, పల్లెపాటి రాజేశ్వర్ రావు, మొగసాని బాలరాజు, కుమార్, నాగరాజు, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికోవర్ వైద్యుల అత్యవసర శస్త్రచికిత్స

**– మహిళ ప్రాణాపాయం నుంచి బయటపడింది**

**తెలుగు వెలుగు వరంగల్, అక్టోబర్ 7:**




వరంగల్ మెడికోవర్ హాస్పిటల్‌లో 52 ఏళ్ల మహిళ ప్రాణాంతక మెదడు అన్యూరిజం నుంచి విజయవంతంగా కోలుకుంది. ఎడమ అంటీరియర్ సెరెబ్రల్ ఆర్టరీలో రక్తనాళం పగిలి తీవ్ర రక్తస్రావంతో వచ్చిన రోగిపై డాక్టర్ టి.సంజయ్ నేతృత్వంలోని న్యూరో సర్జరీ బృందం క్రానియోటమీ విత్ అన్యూరిజం క్లిప్పింగ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. డాక్టర్ యూనిస్, డాక్టర్ కిషోర్, అనస్థీషియా నిపుణుడు డాక్టర్ వాసు ప్రకాశ్, క్రిటికల్ కేర్ ఇన్‌చార్జ్ డాక్టర్ లక్ష్మీ దీపక్ సహకరించారు. రోగి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు. డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ు ఇటువంటి అరుదైన అన్యూరిజం కేసుల్లో సమయానికి శస్త్రచికిత్స ఎంతో కీలకమని తెలిపారు. మెడికోవర్ సెంటర్ హెడ్ మిస్ నమ్రత మాట్లాడుతూ ు ఇది వైద్య బృందం నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# అమృత్ 2.0 పనులను ప్రారంభిస్తామని ఏ.ఈ. హామీ..

**తెలుగు వెలుగు ఎల్లారెడ్డి, నవంబర్ 07:**



ఎల్లారెడ్డి పట్టణ 2 వ వార్డు పరిధిలో బస్టాండ్ డౌనల్ ప్రాంతంతో పాటు బీసీ కాలనీ, న్యూ అబాది ప్రాంతంలో అమృత్ 2.0 పైపు లైన్ పనులను ప్రారంభించాలని ఏ ఈ నిర్భయ్ ని కోరడం జరిగింది.ఈ పైపు లైన్ పనులకోసం పలుచోట్ల సీసీ రోడ్డు పనుల నిర్మాణాలకు అడ్డంకిగా మారిందని వివరించడం జరిగింది. మా విజ్ఞప్తి మేరకు అమృత్ 2.0 పనులను ప్రారంభిస్తామని ఏ ఈ హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మహేష్, నరేష్ పాల్గొన్నారు..

# వందేమాతరం పై పట్టింపు లేని మండల పరిషత్ అధికారులు...

**గంభీరావుపేట నవంబర్ 8 తెలుగు వెలుగు**




తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని స్కూళ్లకు మరియు అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో వందేమాతరం రచించి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రభుత్వం 10 గంటలకు వందేమాతరం గీతం ఆలపించాలని ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిషత్‌లో అధికారులు మాత్రం సమయానికి రాక నెమ్మదిగా 11 గంటలకు వచ్చి వందేమాతరం ఆలపించారు. వారిని చూసి పలువురు పదిమందికి చెప్పవలసిన అధికారులే సరిగ్గా టైం మెయింటెనెన్స్ లేదు ప్రజలకు ఎలా పని చేస్తారని ముచ్చరిస్తున్నారు.

# పేద కుటుంబ యువతీలకు వివాహానికి 10,000 వేల రూపాయల టేక్ మంచాలను అందచేస్తున్న, బెంద్రం తిరుపతి రెడ్డి

**తెలుగు వెలుగు ఇల్లంతకుంట ప్రతినిధి,**



ఇల్లంతకుంట మండల అనంతారం గ్రామంలోని పెద కుటుంబం వంగరీ లలిత శ్రీనివాస గారి పుత్రిక భార్గవి అజయ్ గార్ల వివాహానికి టేక్ మంచాలు 10,000 వేల రూపాయల వస్తువులను ( Bendram Thirupathi Reddy ) FOUNDTION ( Serve Peopel Serve God ), ద్వారా సహాయం అందజేసిన బెంద్రం,తిరుపతి రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ... ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు, సహాయాలు చేస్తునేవుంటామన్నారు, అన్ని గ్రామాలలోనీ సేవా ప్రాతినిధులు, యువకులు సమాచారం అందించాలన్నారు, ఈ పుణ్య శుభ సహయ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవాప్రతినిదులు, బొల్లారం ప్రసన్న కుమార్, అక్కెం నాగరాజ్, ఉత్కం వెంకటేష్, గజ్జల శ్రీనివాస్, బుర్ర రమేష్, బద్దం తిరుపతి రెడ్డి, కొత్త రాజ్ రెడ్డి, నల్ల ప్రభాకర్, గొల్లపెల్లి వేణు, అరుణ్, మహెందర్ గార్లు నూతన వదువరులను ఆశీర్వదించారు...

# పరకాలలో బీఆర్ఎస్ శిలాఫలకం ధ్వంసం

**– బీఆర్ఎస్ పార్టీ నేతల ఆగ్రహం**

**తెలుగు వెలుగు పరకాల**



పరకాల పట్టణంలోని పాడి జైపాల్ ఇంటి నుండి చలివాగ్ వరకు గత ప్రభుత్వం నిర్మించిన సీసీ రోడ్ శిలాఫలకాన్ని శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫౌండేషన్ స్టోన్ ప్లేట్‌ను దారుణంగా కూల్చివేయడంతో ప్రాంతంలో కలకలం రేగింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలకు గుర్తుగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు.పార్టీ అభివృద్ధి దృక్పథానికి చిహ్నామైన ఈ శిలాఫలకం ధ్వంసానికి బాధ్యులైన వారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు డిమాండ్ చేశారు.ఇలాంటి విధ్వంసక చర్యలను తాము సహించబోమని స్పష్టం చేశారు.అలాగే,పరకాల మున్సిపల్ కమిషనర్ స్పందించి కొత్త శిలాఫలకాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ప్రజలు శాంతి భద్రతలు కాపాడాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# సామూహికంగా వందేమాతరం గేయాలాపన

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7**



కొత్తగూడెం : వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత జాతీయ గీతం వందేమాతరం రచయిత బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కంప్లెక్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ శ్రీమతి విద్యా చందన వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు.

# సామాన్య భక్తులకు అందని దూరంలో అంజన్న దర్శనం

**– ఎన్ హెచ్ ఆర్ సి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్**



**తెలుగు వెలుగు మల్యాల నవంబర్07**

ప్రశాంతంగా దేవుడిని దర్శించుకునేందుకే భక్తులు దూర ప్రాంతాల నుండి దేవాలయాలను సందర్శిస్తుంటారు. మొక్కులు చెల్లించుకునేందుకు కుటుంబసభ్యులతో దైవదర్శనాలకు వెళుతుంటారని అధికారుల పుణ్యమా అని తనివితీరా దేవుడిని దర్శించుకోవడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాల్సి పరిస్థితి వస్తోంది. జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని తీసుకున్నా ఆర్జిత సేవల టిక్కెట్లు రేట్లు షాక్ కొట్టేలా ఉన్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు అందనంత దూరంలో టిక్కెట్ ధరలు ఉన్నాయి..దూరం నుంచే దేవుడిని దర్శించుకుని తిరుగుముఖం పట్టాల్సిన పరిస్థితి దాపురించింది. భక్తుల నుంచి వీలైనంత త్వరగా రాబట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.తప్ప భక్తుల భద్రత తావులేకుండా పోయింది.

# కంసాలికుంట శివారులో అక్రమట్టి తో లకాలు

**తెలుగు వెలుగు న్యూస్ నవంబర్ 7**



జంగారెడ్డిగూడెం ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కంసాలికుంట శివారులో అక్రమ మట్టి తోలకం బుట్టాయిగూడెం రెవెన్యూ అధికారుల అనుమతులు ఉన్నాయంటూ వి చ్చలవిడిగా మట్టితోలకం.బుట్టాయిగూడెం పంచాయతీ కార్యాలయం చుట్టూ లోతట్టు ప్రాంతంలో మట్టి తోలుతున్నామని నమ్మబలికి ప్రైవేటు వ్యక్తులకు అధిక ధరలకు మట్టి అమ్ముకుంటున్న వైనం పట్టించుకోని అధికార యంత్రాంగం.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

**తెలుగు వెలుగు ఎల్లారెడ్డి నవంబర్ 07:**



గురువారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు నాగిరెడ్డి పెట్ మండలం లోని మెల్లకుంట తండా పరిధిలోని మహాదేవుని గడ్డ తండా లో క్రీ” శే”అంగోత్ రూప్ సింగ్ భార్య సక్రి కి వారి ఇంటి వద్దకు వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కును ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భరత జాతి బానిసత్వ విముక్తి, జనజాగృతి గీతం వందేమాతరం

**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**
**- రామగుండము పోలీస్ కమీషనరేట్ లో వందేమాతరం గీతాలాపన**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 07:** భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న బంకింఛంద్ర చటర్జీ రచించిన ఈ అద్భుతమైన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శు క్రవారం వందేమాతర గీతాలాపన కార్యక్రమం రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై అధికారులు, సిబ్బందితో కలిసి వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు.



ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించిందన్నారు. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందని, మన గర్వం, గౌరవం, ఉమ్మడి గుర్తింపును పెంపొందిస్తూ మనందరికీ ఐక్యం చేస్తున్న జాతీయ గేయాన్ని గౌరవించేందుకు.. దేశభక్తి, కృతజ్ఞతకు సమష్టి ప్రతీకగా ఈ కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్,సంధ్య, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ ఐ లు శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోరా జాన్సన్, ఎ.ఎన్.సి. పాటశాలల్లో ఘనంగా 150 వ వందేమాతరం గేయం వార్షికోత్సవ వేడుకలు.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 7**



వందేమాతరం 150 సంవత్సరములు పురస్కారించుకున్నా సందర్భముగా నగరం లోని కోరా జాన్సన్,ఏ.ఎన్.సి పాటశాలల్లో పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి భరతమత పటానికి పూలమాల వేసి విద్యార్థులు ఉపాధ్యాయులు,యజమాన్యం వందేమాతరం గీతాన్ని అలపించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉపన్యాసాలనీ,వందేమాతరం గొప్పతనాన్ని తెలిపే నృత్యాలని ప్రదర్శించారు. భరతమాత నినాధలతో పాటశాల ప్రాంగణాన్నీ మారు మ్రోగించారు.దీనిలో బాగంగా చైర్మన్, డైరెక్టర్లు మాట్లాడుతు వందేమాతరం ఆవిర్భావం గురించి రచయిత బంకించంద్ర ఛటర్జీ గురించి కొనియాడారు.వందేమాతరం యొక్క సారాంశాన్ని స్వతంత్ర సమరయోధుల గురించి దేశభక్తిని తెలిపే వందేమాతరం గొప్పతనాన్ని కొనియాడారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 38 వారాలుగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక నవంబర్ 7**

కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవా లయంలో గత 38 శుక్రవారాలుగా జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం. తేది:07-11-2025 శుక్రవారం రోజున కీ"శే"లు. ముద్దసాని బుచ్చయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి ముద్దసాని రామమ్మ, కుమారుడు కోడలు ముద్దసాని కుమారస్వామి చంద్రకళ దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ & అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న మిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంభు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుందని, ఈ ఆలయ ఆవరణలో ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని, వాడకుండా



మోదుగాకులలో భోజనాలు వడ్డిస్తు, పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేసినారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి,మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,గణేష్ కళా



బృందం అధ్యక్షుడు గోనెల పెద్దన్న,ఆలయ అర్చకులు ముక్తవరం శ్రీధరాచుర్యులు,అమ్మ ఫౌండేషన్ సభ్యులు,గోనెల మొండయ్య,గోనెల అఖిల్ ,గోనెల సాయిచరణ్,రాయణవేణి సతీష్,రాయణవేణి పెద్ద అనిల్,రాయణవేణిచిన్న అనిల్,గోనెల రుషికేశ్,గోనెల హర్షిత్,గోనెల అరవింద్ సాయి,రామ్ చరణ్,రాయణవేణి రాజు,మరియు భగవత్ బంధువులు,భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కుల పంపిణీ చేసిన

**- నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 7**



ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరమని స్థానిక నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అన్నారుఅనారోగ్యం తో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నష్టపోయిన బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కొంత బాసటగా నిలుస్తాయని ఆమె అన్నారు,అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా కౌడిపల్లి మండలం లోని తునికి, పిల్లికుంట తాండా కి చెందిన వారికి మంజూరైన 1,66,000/ఒ ఒక్క లక్ష అరవై ఐదు వేల రూపాయల చెక్కులను శుక్రవారం లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే సునితారెడ్డి హైదరాబాద్ మాదాపూర్ లోని ఆమె నివాసంలో అందజేశారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు యువ నాయకులు మధుకర్ రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్ ,కాట్రోత్ శంకర్ పిల్లికుంట తాండా మాజీ ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు దళావత్ రవి,కాట్రోత్ రాములు, గేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ ఆలయాల కూల్చివేత పై హిందూ సంఘాల ఆగ్రహం



**- రాజీవ్ రహదారిపై రాస్తారోకో**
**- మున్సిపల్ కార్యాలయం ముట్టడి**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 07:** హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోదావరిఖని నగరంలో దారి మైసమ్మ గుడులను కూల్చిన విధ్వంసాన్ని నిరసిస్తూ అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు, హిందూ పరివార క్షేత్రాల ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ గుడి ప్రాంగణం ముందు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక సమిష్టిగా మైసమ్మ గుడుల కూల్చివేతపై నిరసనగా భవిష్యత్తు కార్యచరణ ప్రకటించారు. ఈ సందర్భంగా రేపు శనివారం కూల్చిన మైసమ్మ గుడుల దగ్గర బస్తీ వాసులతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా ఆదివారం ఎక్కడైతే గుడులు కూల్చారో అక్కడ ప్రక్షాళన కోసం పూజలు నిర్వహించి శుద్ధి కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. అదేవిధంగా హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్, కొండపర్తి సంజీవ్



కుమార్ ఆధ్వర్యంలో అన్ని సంఘాల సమన్వయంతో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మైసమ్మ గుడిలను కూల్చిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీని వెంటనే సస్పెండ్ చేయాలని, పూర్తిగా ఎమ్మెల్యే కనుసనల్లో జరిగిన ఈ విధ్వంసకాండకు రామగుండం ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలని, కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించకపోవడంతో ఆగ్రహించిన హిందూ నాయకులు రాజీవ్ రహదారిపై కూర్చొని రాస్తారోకో నిర్వహించి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్, ఏసీపీ మడత రమేష్ చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ తో హిందూ ఐక్యవేదిక నాయకులతో మాట్లాడించడం, జిల్లా కలెక్టర్ స్వయంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో నిరసనను విరమించారు. హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్ కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఒకవైపు దారి మైసమ్మ గుడులను కూల్చడమే కాకుండా అక్కడ మలమూత్ర విసర్జనలు చేస్తారని అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ చెప్పడం హిందూ సమాజాన్ని



అవమానించడమేనని, చట్ట విరుద్ధంగా వ్యవహరించిన అడిషనల్ కలెక్టర్ పై హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్ కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమాల్లో వివిధ హిందూ సంఘాలు, నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్, కౌశిక హరి, రామ్మూర్తి గౌడ్, రసమల జనార్ధన్, ఇసంపల్లి వెంకన్న, కందుల సంధ్యారాణి, సులువ లక్ష్మీ నరసయ్య,అచ్చ వేణు, సురేష్ భవాని, దామోదర్ రెడ్డి, బక్కి కిషన్, యాదగిరి సత్తయ్య, అంబటి నరేష్ యాదవ్, అయోధ్య రవీందర్, అడిగోప్పుల రాజు, పైతరి రాజు, సంతోష్ రెడ్డి, రావుల మధు, వడ్లకొండ రవీందర్, మంథని శ్రావణ్, వడ్లూరు దేవయ్య, కొండపర్తి నరహరి, ఐలన్న, లింగయ్య యాదవ్, ఎంచర్ల మహేష్, పున్నం శశికుమార్, పిడుగు కృష్ణ, ప్రవీణ్ కుమార్, సింహాచలం రత్నాకర్, అయితే పవన్, మిట్టపల్లి సతీష్, అపర్ణ, గుండెబోయిన భూమయ్య, బొబ్బిలి సతీష్ వాసర్ల జోసెఫ్, దొమ్మేటి వాసు, వందల సంఖ్యలో హిందూ బంధువులు, యువకులు పాల్గొన్నారు.

# గ్రామ నవనిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో ముఖముకి కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 7**





తేదీ 5&6 %రోజున అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ వారి నేతృత్వంలో నెల్సన్ రా యల్ కండె నరేందర్ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టుని వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట & సైదాపూర్ క్లస్టర్స్ లో పలు గ్రామాలను ప్రకృతి వ్యవసాయానికి ఎంచుకున్నటువంటి రైతుల వద్ద బిఆర్సి ( బయో రీసెర్చ్ ) సెంటర్లు ప్రారంభించడం జరిగింది . రైతులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటుచేసి రైతులందరూ తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి చేపట్టే విధంగా ముందుండాలని రసాయన ఎరువుల నుండి భూమిని కాపాడాలని రైతన్నల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకునే దిశగా ముందుండాలని సహజ సిద్ధంగా దొరికే వనరులచే కషాయాలు తయారు చేసుకుని రసాయనరులని పూర్తిస్థాయిలో మానేయాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డ్రా ఎన్ వెంకటేశ్వరావు కె.వి.కె శాస్త్రవేత్త విజయ్ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# ఘనంగా ఐ.ఎఫ్. డబ్ల్యూ. జే. వజ్రోత్సవ వేడుకలు

**- పండ్ల పంపిణి చేసిన నాయకులు.**

**తెలుగు వెలుగు ప్రతినిధి నిజామాబాద్, నవంబర్ 07 :**

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణి చేసి వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ కౌన్సిల్ మెంబర్ కుంచం శ్రీనివాస్ , టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పనుగంటి శ్రీనివాస్, టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కోరి రాకేష్ లు మాట్లాడుతూ ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 28 అక్టోబర్ 1958లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా 30 వేల సభ్యత్వాలను నమోదు చేసుకొని 28 రాష్ట్రాలలో విజయవంతంగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తుందని తెలిపారు. శ్రీలంక, నేపాల్, భూటన్ రాష్ట్రాలలోని సంఘాలతో



సంబంధాలను సైతం కొనసాగిస్తూ విజయవంతంగా తమ కార్యకలాపాలను ముందుకు తీసుకు వెళ్లడం జరిగుతుందన్నారు. అనేక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకోవడంతోపాటు, తమ హక్కులను కాపాడుకోవడం కోసం అనేక ఉద్యమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు . నేడు తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి సాధన కోసం నిరంతరం ఉద్యమాలు చేయాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అదేవిధంగా షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను జర్నలిస్టుల కుటుంబాలకు వర్తింపజేయాలని అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ విషయంలో గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు పని చేయడం లేదని, చివరికి ఆరోగ్యశ్రీ పథకమే దిక్కు అవుతుందని అన్నారు. జర్నలిస్ట్ ల హక్కుల సాధనకై పోరాటానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు.

# దేశభక్తికి నిదర్శనం వందేమాతరం గీతం

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం):**




జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలను పురస్కరించుకుని 2025 నవంబర్ 7 నుండి 2026 నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా స్మారక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా సీఐఎస్ఎఫ్ బ్యారెక్స్ లో శు క్రవారం ఉదయం వందేమాతరం గీతం సామూహికంగా ఆలపించారు. అనంతరం యూనిట్ అధికారులు, సిబ్బంది వందేమాతరంలో పొందుపరచబడిన దేశభక్తి, ఐక్యతను పునరుద్ఘాటించారు. అదే విధంగా ఎన్టీపీసీ పీటీఎస్ లోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించి తమ దేశ భక్తిని చాటుకున్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న ఫాతిమా

**– ఫాతిమాను అభినందించిన ప్రభుత్వ విప్ ఆది**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో టీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న కరీంనగర్ పట్టణానికి చెందిన ఫాతిమా ఫిర్దాస్ శాతావాహన యూనివర్సిటి పరిధిలో బి.ఈడీ పూర్తి చేసి అత్యధిక మార్కులు సాధించినందుకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ గోల్డ్ మెడల్ తో సత్కరించారు. గోల్డ్ మెడల్ అందుకున్న ఫాతిమా ఫిర్దాస్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, గురుకుల విద్యాలయ సహొద్యోగులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవం

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 7:**



ఎన్టీపీసీ సంస్థ 51వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఈడీ చందన్ కుమార్ సామంత మాట్లాడుతూ.. దేశాన్ని బాధ్యతాయుతంగా శక్తివంతం చేయడంలో ఎన్టీపీసీ ఐదు దశాబ్దాలుగా కృషి చేస్తుందని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి రంగంలో ఎన్టీపీసీ ముందు నిలుస్తుందని, ఉద్యోగులు అంకిత భావంతో పని చేస్తుండటంతో సాధ్యమైందన్నారు. పిటిఎస్ లో మొక్కలు నాటిన అనంతరం కేకు కట్ చేశారు. అధికారులు, ఉద్యోగులు ఈ సందర్భంగా బెలూన్లు గాలిలోకి ఎగురవేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అవగాహన కార్యక్రమ బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం ఎన్టీపీసీ సీఎండీ గుర్దీప్ సింగ్ ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.

## చిన్నారులకు గౌన్లను అందజేసిన అడిషనల్ ఎస్పీ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోరుట్ల రోడ్ లో బేడ బుడగ జంగాల కాలనీ నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా చిరు సత్కారాలకు వచ్చిన శాలువాలతో కుట్టిన గౌన్లను శుక్రవారం వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వీరప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పోలీసు కమీషనరేట్‌లో 'వందేమాతరం' 150వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 7**



భారత జాతీయ గేయం అయిన "వందేమాతరం" గీతాన్ని మహాకవి బంకించంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కమీషనరేట్ కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొని, వందేమాతర గేయాన్ని ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, వందేమాతర గీతం స్వాతంత్ర్య సంగ్రామంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తినిచ్చిందని, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే గొప్ప శక్తి ఈ గీతంలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఆర్ ఐ కిరణ్ కుమార్ లతో పాటు కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గేయాన్ని ఆలపించారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు వినూత్న కార్యక్రమం..

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 7**



హుజూరాబాద్ వైపుగా వెళ్ళే దారిలో డివైడర్స్ కు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రహించి సాలిడ్ వేస్ట్ రూల్స్ ప్రకారం రెడ్యూస్, రియూస్, రీసైక్లింగ్ నుండి జమ్మికుంట మున్సిపాలిటి వాహనాలకు ఉపయోగం లేని వాహనాల టైర్లతో డివైడర్స్ కు కొటేషన్ లతో గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట నుండి హుజూరాబాద్ కు వెళ్లే డివైడర్స్ సమీపంలో చాలా రోడ్డు ప్రమాదాలు జరిగాయని, వాటిని అరికట్టేందుకు మున్సిపల్ వాహనాల ఉపయోగం కానీ టైర్లను డివైడర్లకు రంగులతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పనికిరాని టైర్లను రియూజ్ చేసి ఇటువంటి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు దీనివల్ల రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చని ఆయన తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో డిఆర్ సిసి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దీనివల్ల పారిశుధ్య కార్మికులు వాటిని రీయూస్ చేసి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వారికే అదే విధంగా చూస్తున్నామని, ఇటువంటి కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, మున్సిపల్ అధికారులకు, కార్మికులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఇల్లందకుంట మండల కేంద్రంలో సామూహికంగా జాతీయ గీతాలాపన



**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 7**
కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, జాతీయ గీతం "వందే మాతరం" 150వ వార్షికోత్సవం సందర్భంగా ఇల్లందకుంట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రత్యేక దేశభక్తి కార్యక్రమం నిర్వహించబడింది. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణనిచ్చిన ఈ గీతానికి నివాళి అర్పించడం జాతీయతా భావాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. ఈ దేశభక్తి కార్యక్రమంలో ఇల్లందకుంట పోలీస్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, అంబేద్కర్ చౌరస్తాలో "వందే మాతరం" ను సామూహికంగా గానం చేశారు.

# పట్టణ పోలీస్ స్టేషన్ లో వందేమాతర గేయాలపన



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బంది సామూహిక వందేమాతర గేయాలపన చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, పట్టణ ఎస్ఐలు ఎల్లాగౌడ్, రామ్మోహన్, మోతిరామ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్ ను కలిసినా రెడ్ క్రాస్ సేవాసమితి



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 7**
కరీంనగర్ జిల్లాకు పర్యటనలో భాగంగా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ని కరీంనగర్ ఇండియన్ రెడ్ క్రాస్ సమితి ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సమితి చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు, సామాజిక సేవా యత్నాలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు , విపత్తు సమయంలో అందిస్తున్న సహాయ చర్యల వివరాలను గవర్నర్ కి సమితి అధికారులు వివరించారు. రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు సమాజానికి అత్యంత అవసరమై, మానవతా విలువలను నిలబెట్టే విధంగా ఉన్నాయని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఇలాంటి సేవలను మరింత విస్తరించి ప్రజల మధ్యకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా గవర్నర్ కి స్మారకంగా ప్రత్యేక ఫోటో ఆల్బమ్‌ను ఇండియన్ రెడ్ క్రాస్ సమితి చైర్మన్ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి , కార్యదర్శి చిదుర సురేష్ విద్యాసాగర్ , సభ్యులు ఎలగందుల మునీందర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సమితి ఇతర సభ్యులు కూడా పాల్గొన్నారు.

# జాతీయ హాకీ అసోసియేషన్ శతాబ్ది వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 07:**



భారత జాతీయ హాకీ అసోసియేషన్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది (సెంటినరీ) వేడుకలను శుక్రవారం దేశవ్యాప్తంగా ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమాదేవి క్రీడా మైదానంలో హాకీ మ్యాచ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, ఐఎన్‌టియూసీ సెంట్రల్ సెక్రటరీ ఏ.రామారావు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత జాతీయ క్రీడ హాకీ అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడని, ఒలింపిక్స్‌లో భారతదేశానికి తొలి బంగారు పతకాలు అందించిన క్రీడ హాకీయన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశంలోని ప్రతి గ్రామానికి హాకీ క్రీడను పరిచయం చేసిన భారత హాకీ అసోసియేషన్, గత శతాబ్ద కాలంలో అట్టడుగున ఉన్న క్రీడాకారులకు చేయూతనందించి, దేశానికి అత్యుత్తమ హాకీ క్రీడాకారులను అందించడం గర్వకారణమన్నారు. గత వందేళ్ల స్ఫూర్తిదాయక సేవలను స్మరించుకుంటూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో పెద్దపల్లి హాకీ అసోసియేషన్ భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ముకేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సలీం, సభ్యులు కె.ఎల్.ఎన్. ప్రసాద్, సదానందం, నరసింహారెడ్డి, శేషగిరి, నాగరాజు, ఆరిఫ్, చంద్రపాల్, రంజిత్, రాజ్ నిఖిల్, అడ్డూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో ఘనంగా వందేమాతరం గీతా లాపన

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 7**





కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో వందేమాతరం గీతాలాపన ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం రచించి ఇప్పటికీ 150 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన ఆలపించా లనే ఉద్దేశంతో పారిశుధ్య కార్మికులు మున్సిపల్ అధికారులతో ఘనంగా వందేమాతరం గీతా లాపన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్లతో పాటు పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ నాయకుల ముందస్తు అరెస్టు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 7**





కరీంనగర్:– బీసీ సంఘాల జేఏసీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీసీ సంఘం నాయకులు గవర్నర్ కరీంనగర్ పర్యటన సందర్భంగా అడ్డుకుంటామని 42 శాతం రిజర్వేషన్లు బిల్లును గవర్నర్ సంతకం పెట్టకుండా రిజర్వేషన్లకు రాజ్యాంగ హోదా రానందుకు నిరసనగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటనను అడ్డుకుంటాం అని హెచ్చరించిన నేపథ్యంలో పోలీసులు బీసీ జేఏసీ నాయకులను అరెస్ట్ చేసి ఉజ్వల పార్క్ దగ్గర్లో గల సిటీ ట్రైనింగ్ సెంటర్ కు తరలించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ బీసీ ఉద్యమాన్ని అరెస్ట్ లతో ఆపలేరని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేదాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జాక్ నాయకులు కేసిపెద్ది శ్రీధర్ రాజ్,ఆది మల్లేశం,ఎన్నం ప్రకాష్, నర్సింగోజు శ్రీనివాస్,నాగుల కనుకయ్య గౌడ్,పెంట అజయ్ పటేల్,మాదాసు సంజీవ్,దొగ్గిలి శ్రీధర్,రాచమల్ల రాజు,కాసా రాజు,అనుమాస నితిన్ బీసీ జే ఏ సీ నాయకులు అరెస్ట్ అయినవారిలో ఉన్నారు.

# లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మనాలి ఠాకూర్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 07:**



రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ శుక్రవారం అందుగులపల్లి గ్రామంలోని దేవునిపల్లి జాతర శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనాలి ఠాకూర్ మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం నాకు ఎంతో ఆధ్యాత్మిక ఆనందం కలిగించింది. ప్రతి సంవత్సరం జరిగే ఈ దేవునిపల్లి జాతర ప్రజల భక్తి, విశ్వాసాలకు ప్రతీక. జాతర సమయంలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా కమిటీ వారు జాతర నిర్వహించడం పట్ల వారిని మనాలి ఠాకూర్ అభినందించారు.

# వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

**– వందేమాతరం గీతా పాలన చేయించిన కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ నరసింహులు**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 7**





ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన శ్రీమతి సరస్వతి రాయారావు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నర్సింలు సామూహికంగా వందేమాతరం గేయాన్ని కళాశాల విద్యార్థి విద్యార్థుల తో ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజాతీయ కవి బంకించంద్ర ఛటర్జీ వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశం మొత్తం సామూహికంగా వందేమాతర గేయాలాపన చేసి ఆ సందర్భాన్ని గుర్తు చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించా మనీ . అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నర్సింలు వందేమాతరం గేయం గొప్పతనాన్ని కొనియాడారు. కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు జాతీయోద్యమంలో వందేమాతర నినాదం రేకెత్తించిన చైతన్యాన్ని గుర్తు చేశారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కోట్ల మంది భారతీయులను ఒక్కతాటి పైకి తెచ్చిన గొప్ప గేయం వందేమాతరం అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాందేవ్, శ్యామయ్య, మహేష్ గౌడ్, శ్రీనివాస్, సునీల్ నాన్ ఉపాధ్యాయ సిబ్బంది సంజీవులు విద్యార్థులు పాల్గొన్నారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం నవంబర్ 08 2025

# జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో టీఆర్పీ పార్టీలో చేరికలు





**తెలుగు వెలుగు ప్రతినిధి భూపాలపల్లి నవంబర్ 7**
జిల్లాలో ఎలక్ట్రిషన్ యూనియన్ నుండి జిల్లా అధ్యక్షుడిగా కంకల అశోక్ ని టీ ఆర్ పి పార్టీలో నియమించిన రవి పటేల్ జిల్లా వర్తక వ్యాపార జిల్లా అధ్యక్షుడిగా టీ ఆర్ పి నుండి అనుమాల శ్రీనివాస్ ని నియమించిన రవి పటేల్ అనంతరం పార్టీలో చేరిన అశోక్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఎన్ని ప్రభుత్వాలు మారినా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ జీవితాలు ఇంతవరకు ఏ మార్పు చెందలేదు స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా రాజ్యాంగం అమలై సంక్షేమ పథకాలు కూడా సామాన్య ప్రజలకు ఇంతవరకు అందడం లేదు కనుక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది సబ్బండ వర్గాలకు న్యాయం జరిగే విధంగా ఉండాలని కానీ ఈ రాష్ట్రం బలిసిన వాళ్ల చేతుల్లోనే బందీ అయింది ఆ సంకెళ్లను విడిపించడం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీలో క్రియాశీలకంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి 2028లో టిఆర్పి పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కార్యకర్త నుండి కష్టపడి పనిచేసి మన జెండా ఎజెండా గడపగడపకు తీసుకెళ్లడంలో మా వంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన అశోక్ శ్రీనివాస్ అన్నారు రవి పటేల్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఎక్కడ కష్టమొచ్చినా కూడా టిఆర్పి పార్టీ ముందుంటుంది ప్రజా సమస్యల పైన పోరాడుతూ ప్రజల మధ్యలో ఉంటూ మన పార్టీ జెండా ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ విధి విధానాలకు అనుగుణంగా పనిచేస్తూ రాబోవు 2028 మనం రాజ్యాధికారం సాధించుకొని తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రిని చేసే వరకు పోరాడాలని రవి పటేల్ అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్ జిల్లా నాయకులు జినకల శ్రీను ఇనుగాల ప్రణీత్ రోడ్డ శ్రీనివాస్ శ్రీకాంత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# గోదావరిఖనిలో మైసమ్మ గుడుల కూల్చివేతపై ఆగ్రహించిన హిందూ ఐక్యవేదిక..

- మున్సిపల్ కమిషనర్ సస్పెండ్ చేయాలి
- ఎమ్మెల్యే హిందూ సమాజాన్ని క్షమాపణలు కోరాలని డిమాండ్



**తెలుగు వెలుగు–గోదావరిఖని:**
గోదావరిఖనిలో మైసమ్మ గుడుల కూల్చివేతపై హిందూ ఐక్యవేదిక ఆగ్రహం వ్యక్తం చేసింది. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని నగరంలో దారి మైసమ్మ గుడులను కూల్చిన విధ్వంసాన్ని నిరసిస్తూ అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు, హిందూ పరివార క్షేత్రాల ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ గుడి ప్రాంగణం ముందు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక సమిష్టిగా మైసమ్మ గుడుల కూల్చివేతపై నిరసనగా భవిష్యత్తు కార్యచరణ ప్రకటించారు. శనివారం రోజున కూల్చిన మైసమ్మ గుడుల దగ్గర బస్తీ వాసులతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా ఆదివారం ఎక్కడైతే గుడులు కూల్చారో అక్కడ ప్రక్షాళన కోసం పూజలు నిర్వహించి శుద్ధి కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అన్ని సంఘాల సమన్వయంతో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించి, మైసమ్మ ఆలయాలను కూల్చిన కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, దీనికి పూర్తి బాధ్యత ఎమ్మెల్యే వహిస్తూ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని, కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినదించారు. జిల్లా కలెక్టర్ ఇక్కడకు రావాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించక పోవడంతో ఆగ్రహించిన హిందూ నాయకులు రాజీవ్ రహదారిపై కూర్చొని రాస్తారోకో నిర్వహించి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ , వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ తో హిందూ ఐక్యవేదిక నాయకులకు మాట్లాడించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో నిరసనను విరమించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ మైసమ్మ గుడుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు చెప్పడం సరైంది కాదని, ఆ మైసమ్మ తల్లే రోడ్డు ప్రమాదాలు జరుగకుండా రక్షణగా నిలుస్తుందని అన్నారు. తెరవెనుక ఉండి మైసమ్మ తల్లి గుడులను కూల్చిన వారిని ఆ మైసమ్మ తల్లే చూసుకుంటుందని హెచ్చరించారు. ఈ ప్రాంతంలో హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ కూల్చిన మైసమ్మ గుడులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు దారి మైసమ్మ గుడులను కూల్చడమే కాకుండా అక్కడ మలమూత్ర విసర్జనలు చేస్తారని అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ చెప్పడం హిందూ సమాజాన్ని అవమానించడమేనని చట్ట విరుద్ధంగా వ్యవహరించిన అడిషనల్ కలెక్టర్ పై హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్ కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమాల్లో వివిధ హిందూ సంఘాలు నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్, కౌశిక హరి, రామ్మూర్తి గౌడ్, రసమల జనార్ధన్, ఇసంపల్లి వెంకన్న, కందుల సంధ్యారాణి, సులువ లక్ష్మీ నరసయ్య, అచ్చ వేణు, సురేష్ భవాని, దామోదర్ రెడ్డి, బక్కి కిషన్, యాదగిరి సత్తయ్య, అంబటి నరేష్ యాదవ్, అయోధ్య రవీందర్, అడిగోప్పల రాజు, పైతరి రాజు, సంతోష్ రెడ్డి, రావుల మధు, వడ్లకొండ రవీందర్, మంథని శ్రావణ్, వడ్లూరు దేవయ్య, కొండపర్తి నరహరి, ఐలన్న, లింగయ్య యాదవ్, ఎంచర్ల మహేష్, పున్నం శశికుమార్, పిడుగు కృష్ణ, ప్రవీణ్ కుమార్, సింహాచలం రత్నాకర్, అయితే పవన్, మిట్టపల్లి సతీష్, అపర్ణ, గుండెబోయిన భూమయ్య, బొబ్బిలి సతీష్ వాసర్ల జోసెఫ్, దొమ్మేటి వాసు, వందల సంఖ్యలో హిందూ బంధువులు యువకులు పాల్గొన్నారు.

# ఉచితవైద్య శిబిరం సక్సెస్. కొమ్ము గణేష్



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కొత్తపల్లి పట్టణ ప్రథమ చికిత్స వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన ఓ ప్రైవేటు ఫర్టిలిటీ సెంటర్ సహకారంతో పెళ్లయి పిల్లలు కానీ దంపతుల కొరకు కొత్తపల్లి వార్డు కార్యాలయలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంలో సుమారు 20 మంది వరకు పెళ్లయి కొన్ని సంవత్సరాలు గడిచినా కాని వివిధ కారణాల చేత పిల్లలు కలుగని దంపతులు వచ్చి ఈయొక్క ఉచిత వైద్య శిభిరాన్ని ఉపయోగించుకున్నారు. వీరికి ఫర్టిలిటి స్పెషలిస్ట్ డాక్టర్ వి .మీనశ్రీ రోగుల యొక్క సమస్యలు విని వారికి వివిధ రకాల పరీక్షలు చేసి అందుకు సంబంధించిన పరీక్షలు రాశారు. ఉచిత వైద్య శిభిరంలో చూపించుకున్న దంపతులకు సుమారు 7500 రూపాయల పరీక్షలు కేవలం 1000 రూపాయలకే చేశారు. పరీక్షలలో వచ్చిన రిపోర్ట్ ఆధారంగా వారికి పూర్తి ట్రీట్మెంట్ ఉంటుందని తెలిపారు,

ప్రథమ చికిత్స వైద్యుల సంఘం అధ్యక్షులు కొమ్ము గణేష్ మాట్లాడుతూ మా సంఘం ఆధ్వర్యంలో సుమారు 20 మంది దంపతులకు ఉచితంగా వైద్యం అందించినందుకు సంతోషంగా ఉందన్నారు.ప్రథమ చికిత్స వైద్యులంటే సేవాభావం కలవారని. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ప్రథమ చికిత్స వైద్యులను గుర్తించి తగిన శిక్షణలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.మా సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య శిభిరం నిర్వహించినందుకు ఫర్టిలిటి సెంటర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈయొక్క కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ ప్రథమ చికిత్స వైద్యుల సంఘం అధ్యక్షులు కొమ్ము గణేష్ తో పాటు తాజా మాజీ వార్డు సభ్యులు వాసాల రమేష్, గున్నాల రమేష్, ఫర్టిలిటి సెంటర్ మార్కెటింగ్ మేనేజర్ అన్వర్ హుస్సేన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్న-విజయవాడ వందేభారత్ పొడిగింపు నరసాపురం వరకు పొడిగించిన రైల్వేశాఖ

ఏపీ వాసులకు గుడ్‌న్యూస్.. త్వరలోనే నరసాపురం రైల్వే స్టేషన్‌కు వందే భారత్ రైలు రానుంది. చెన్నై సెంట్రల్ – విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ రైలును నరసాపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఈ సర్వీసు ప్రారంభం కానుంది. ఈ మేరకు ఆదేశాలు కూడా జారీ చేసింది. ప్రస్తుతం చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయల్దేరే వందేభారత్ రైలే.. రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్ల మీదుగా విజయవాడకు 12.10 చేరుకుంటుంది. అయితే పొడిగించిన సర్వీసు11.45 గంటలకే విజయవాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 11.50 గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 12.25 గంటలకు గుడివాడ, మధ్యాహ్నం 1.30 గంటలకు భీమవరం , మధ్యాహ్నం 2.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది. ఇక నరసాపురం నుంచి మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి 3.20 గంటలకు భీమవరం, మధ్యాహ్నం 4.10 గంటలకు గుడివాడ, 4.50 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. విజయవాడ నుంచి 4.55 గంటలకు బయల్దేరి తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా రాత్రి 11.45 గంటలక చెన్నై సెంట్రల్ స్టేషన్‌కు చేరుకుంటుంది.

# మిస్సింగ్ కేసు నమోదు చేసిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 7**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో తేదీ 7 11 2025 రోజున ఫిర్యాది అంబాల పోచయ్య తండ్రి రాయమల్లు గ్రామం మడిపల్లి అను అతడు పోలీస్ స్టేషన్ కి వచ్చి తన కూతురు అయిన అంబాల నిర్మల భర్త రాజు వయసు 32 సంవత్సరాలు అను ఆమెకి ఆరు సంవత్సరాల క్రితం వివాహం కాగా ఒక పాప పుట్టిన తర్వాత తన ఆరోగ్యం బాగా లేకపోవడంతో అప్పటినుండి తన తల్లిగారిల్లు ఆయన మడిపల్లిలో ఉంటూ మానసికంగా కృంగిపోయిందని తేదీ 5 11 2025 రోజున సాయంత్రం ఐదు గంటలకి ఇంట్లో నుండి ఎవరికి ఏం చెప్పకుండా వెళ్ళిపోయిందని అప్పటినుండి ఊరిలో తమ బంధుమిత్రుల వద్ద తన కూతురు ఆచూకీ కోసం విచారించగా ఎక్కడ దొరకలేదని తెలుపగా కేసు నమోదు చేయడమైనది జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు

- ఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 07:**
రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని, ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి ప్రస్తుత జీవన శైలి గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా, గొడవలకు, దాడులకు, బెదిరింపులకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భూమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

- ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 07:**
ఆర్జీ 1 జిఎం కార్యాలయం నందు వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ అదేశానుసారం శుక్రవారం జిఎం కార్యాలయంలో వందేమాతరం గీతం సామూహికంగా ఆలపించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ 1 యస్ఓటు జిఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథి యస్ఓటు జిఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తీ అయిన సందర్భముగా దీనిని రచించిన బంకిమ్‌చంద్ర చటర్జీ 1875, నవంబరు 7న వందేమాతరం గేయం రాశాడని అప్పటికే అతను బెంగాల్‌లో ఆధునిక సాహితీ సమ్రాట్టుగా సుప్రసిద్ధుడు, రచనలో సిద్ధహస్తుడు, స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం ఎందరో ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చిందని, సామాన్యులనూ సమరయోధులుగా మార్చిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యస్ఓటు జిఎం చంద్రశేఖర్, డిజియం క్వాలిటి నాగేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజియం ఫైనాన్స్ ధన లక్ష్మి భాయి, ఎ.ఐ.టి.యుసి జియం ఆఫేస్ ఇంచార్జ్ రమేష్, డి.వైపియం వేణు అధికారులు భీమా, మోహన్ రావు, వీరా రెడ్డి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ కు పాల్పడితే శిక్ష తప్పదు

- చట్ట వ్యతిరేక చర్య ర్యాగింగ్
- విద్యార్థులు విద్యాభ్యాసంపై దృష్టి పెట్టాలి
- వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
ర్యాగింగ్ కు పాల్పడితే శిక్ష తప్పదని, విద్యా వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. శుక్రవారం వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ సిఐ వీరప్రసాద్ మాట్లాడుతూ ర్యాగింగ్ చట్ట వ్యతిరేక చర్య అని,ఎవరైనా ర్యాగింగ్ చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే అధ్యాపకులకు, పోలీస్ సిబ్బందికి తెలపాలని, ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి కన్న తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రామ్మోహన్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థను వినియోగించుకోవాలి






- జిల్లా కార్యదర్శి రాధిక జైస్వాల్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
ఉచిత న్యాయ సహాయం కోసం న్యాయ సేవాధికార సంస్థను వినియోగించుకోవాలని, సమస్యలను శాంతియుతంగా, త్వరితంగా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో న్యాయ సేవల దినోత్సవంను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ 1987 అమల్లోకి వచ్చిన రోజు సందర్భంగా, పేద, వెనుకబడిన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడంలో న్యాయ సేవా సంస్థల పాత్రను వివరించారు. ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా కోర్టు సముదాయంలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని లేదా హెల్ప్‌లైన్ నంబర్ 15100 ను సంప్రదించవచ్చని తెలిపారు. విద్యార్థులు కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు ప్రార్థనగా వందేమాతరం పాటను పాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ.డి.చంద్రయ్య, ఆర్డీఓ సిహెచ్.వెంకటేశ్వర్లు, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె.శ్రీనివాసరావు, ఎంఈఓ. డి.రఘుపతి, జి.పి.కళ్యాణ్ చక్రవర్తి, పి.పి. పి.శ్రీనివాస్, ప్రైవేట్ స్కూల్స్ టౌన్ ప్రెసిడెంట్ వై.శ్రీనివాస్, లోక్ అదాలత్ సభ్యులు సిహెచ్.భాస్కర్, ఆడేపు వేణు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456